


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 17 సంచిక : 190 | 18-08-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

# ఈ దీపావళికి డబుల్ బోనస్: ప్రధాని మోదీ

- జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు
- ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని
- వస్తు, సేవల ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం
- ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం
- నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను ప్రతిపాదన
- సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం

ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారం భిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

వివరాలు 2లో



# ఈసీ వివరణ వింటుంటే నవ్వొస్తోంది: జైరాం రమేశ్

- బీహార్ ఓటర్ల జాబితాపై ఈసీ వివరణను తోసిపుచ్చిన కాంగ్రెస్
- రాహుల్ గాంధీ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానం చెప్పలేదని జైరాం రమేశ్ విమర్శ
- ఈసీ అసమర్థత, పక్షపాతం బట్టబయలయ్యాయని తీవ్ర ఆరోపణ



బీహార్ ఓటర్ల జాబితా సవరణలో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇచ్చిన వివరణను ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈసీఐ వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, వారి వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని ఎద్దేవా చేసింది. ఎన్నికల సంఘం అసమర్థత, పక్షపాత వైఖరితో పూర్తిగా బట్టబయలైందని ఆరోపిస్తూ దాడిని మరింత ఉధృతం చేసింది.నేడు ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగిందని, తాము రాజ్యాంగబద్ధంగా పనిచేసే స్వతంత్ర సంస్థ అని ఆయన స్పష్టం చేశారు.

వార్త 2లో



వార్త 2లో

# న్యూయార్క్‌లో కాల్పుల మోత.. ముగ్గురి మృతి

న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ నైట్‌క్లబ్‌లో కాల్పుల ఘటన
ఈ ఘటనలో ముగ్గురు మృతి, మరో 8 మందికి తీవ్ర గాయాలు
క్లబ్‌లో జరిగిన ఓ గొడవే కాల్పులకు కారణమని పోలీసుల అనుమానం
పలువురు షూటర్లు పాల్గొన్నట్టు పోలీసుల నిర్ధారణ
నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్న అధికారులు
ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని వెల్లడి

# అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం...

రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలపై సీఈసీ స్పందన
కాంగ్రెస్ పార్టీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఈసీ
ఓటర్లకు ఎల్లప్పుడూ బండరాయిలా అండగా ఉంటామని స్పష్టీకరణ
బీహార్ ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పక్షపాతం లేదన్న సీఈసీ
తప్పుడు ప్రచారాలతో తమ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణ
ఓటర్ల ఫోటోలు బహిరంగంగా ప్రదర్శించడం వ్యక్తిగత గోప్యతకు భంగమేనని ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తాము రాజీపడబోమని, ఓటర్లకు ఎల్లప్పుడూ బలమైన అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు.'



వార్త 2లో



# అలా చేస్తే బేరింగ్‌లు దెబ్బతింటాయి: హరీశ్ రావు

కాళేశ్వరం మోటార్లను ఉద్దేశపూర్వకంగా పాడుచేస్తున్నారని ఆరోపణ
రోజుకు రెండు మూడుసార్లు ఆన్, ఆఫ్ చేయడంతో బేరింగ్‌లకు ప్రమాదం అని వెల్లడి
మోటార్లు చెడిపోతే నెపం తమపై వేసేందుకే ఈ కుట్ర అని ఆగ్రహం
ప్రభుత్వాన్ని బీహెచ్ఈఎల్ కూడా హెచ్చరించిందన్న హరీశ్ రావు

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాజెక్టులోని మోటార్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసి, ఆ నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.ప్రస్తుతం కాళేశ్వరం పంపుహౌస్‌లలోని మోటార్లను రోజుకు రెండు నుంచి మూడుసార్లు అనవసరంగా ఆన్, ఆఫ్ చేస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు.

వార్త 2లో

# ఈ దీపావళికి డబుల్ బోనస్: ప్రధాని మోదీ

**జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు**

**ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని**

**వస్తు, సేవల ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం**

**ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం**

**నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను**

**ప్రతిపాదన సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు. ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ కొత్త విధానంలో సామాన్యులు వినియోగించే నిత్యావసరాలు, ఆరోగ్య సంబంధిత వస్తువులు, హస్తకళలు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై 5 శాతం పన్ను ఉంటుంది. ఫ్రిజ్, టీవీ వంటి ఇతర తయారీ వస్తువులపై 18 శాతం పన్ను విధిస్తారు. అయితే, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాలు, పాన్ మసాలా వంటి లగ్జరీ, హానికర వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధానం యథాతథంగా కొనసాగుతుంది. ఈ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలిపేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబరులో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పన్నుల హేతుబద్ధీకరణ ద్వారా దేశంలో వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు ప్రతి ఇంటికీ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తాయని, అలాగే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

# ఈసీ వివరణ వింటుంటే నవ్వొస్తోంది: జైరాం రమేశ్

**బీహార్ ఓటర్ల జాబితాపై ఈసీ వివరణను తోసిపుచ్చిన కాంగ్రెస్**

**రాహుల్ గాంధీ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానం చెప్పలేదని**

**జైరాం రమేశ్ విమర్శ**

**ఈసీ అసమర్థత, పక్షపాతం**

**బట్టబయలయ్యాయని తీవ్ర ఆరోపణ**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

బీహార్ ఓటర్ల జాబితా సవరణలో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇచ్చిన వివరణను ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈసీఐ వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, వారి వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని ఎద్దేవా చేసింది. ఎన్నికల సంఘం అసమర్థత, పక్షపాత వైఖరితో పూర్తిగా బట్టబయలైందని ఆరోపిస్తూ దాడిని మరింత ఉధృతం చేసింది. నేడు ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగిందని, తాము రాజ్యాంగబద్ధంగా పనిచేసే స్వతంత్ర సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలు తెలిపేందుకు ఇంకా 15 రోజుల సమయం ఉందని, రాజకీయ పార్టీలు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు. తమను ఎవరూ భయపెట్టలేరని ఆయన వ్యాఖ్యానించారు. సీఈసీ ప్రెస్ మీట్ ముగిసిన కొద్ది నిమిషాల్లోనే కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా ఎదురుదాడికి దిగారు. "లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సూటి ప్రశ్నలకు సీఈసీ అర్థవంతంగా సమాధానం ఇవ్వలేదు. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి" అని విమర్శించారు. అధికారికంగా కాకుండా వర్గాల ద్వారా సమాచారం లీక్ చేసే ఈసీ, ఇప్పుడు నేరుగా మాట్లాడటం ఇదే మొదటిసారని ఆయన చురక అంటించారు. "రాహుల్ గాంధీకి సీఈసీ బెదిరింపుల విషయానికొస్తే, ఈసీ డేటాలోని వాస్తవాలనే రాహుల్ ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తన అసమర్థతతోనే కాకుండా, పచ్చి పక్షపాతంతో కూడా పూర్తిగా బట్టబయలైంది" అని జైరాం రమేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొంతకాలంగా రాహుల్ గాంధీ, బీహార్ ఓటర్ల జాబితా విషయంలో అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఈసీ కుమ్మక్కైందని ఆరోపిస్తున్నారు. ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేర్లను తొలగించిన వివరాలను బయటపెట్టాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిన మూడు రోజుల తర్వాత ఈసీ ఈ ప్రెస్ మీట్ పెట్టడం గమనార్హం. ఈసీ వివరణతో ప్రతిపక్షాలు ఏకీభవించకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరేలా కనిపిస్తోంది.

# అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం...

**రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలపై సీఈసీ స్పందన**

**కాంగ్రెస్ పార్టీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఈసీ**

**ఓటర్లకు ఎల్లప్పుడూ బండరాయిలా అండగా ఉంటామని స్పష్టీకరణ**

**బీహార్ ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పక్షపాతం లేదన్న సీఈసీ**

**తప్పుడు ప్రచారాలతో తమ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణ**

**ఓటర్ల ఫోటోలు బహిరంగంగా ప్రదర్శించడం వ్యక్తిగత గోప్యతకు భంగమేనని ఆగ్రహం**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తాము రాజీపడబోమని, ఓటర్లకు ఎల్లప్పుడూ బలమైన అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు. "ఎన్నికల సంఘం భుజంపై తుపాకీ పెట్టి రాజకీయాలు చేయాలని చూస్తే, మేము అలాంటి బెదిరింపులకు లొంగిపోమని స్పష్టం చేస్తున్నాం. పేద, ధనిక, వృద్ధులు, మహిళలు, యువత అనే తేడా లేకుండా అన్ని వర్గాల ఓటర్లకు ఈసీ నిర్భయంగా అండగా నిలుస్తుంది" అని ఆయన ఉద్ఘాటించారు. బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (%ూ×=%) కార్యక్రమంలో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. రాజకీయ పార్టీల మధ్య తాము ఎలాంటి వివక్ష చూపబోమని, ఏ పార్టీకి చెందిన వారైనా సరే తమ రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వర్తించడంలో వెనకడుగు వేయబోమని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పారదర్శకంగా పనిచేస్తున్నారని, వారు ధృవీకరించిన పత్రాలు, వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు. "క్షేత్రస్థాయిలో పార్టీలు నియమించిన ప్రతినిధులు ధృవీకరించిన విషయాలు రాష్ట్రస్థాయి లేదా జాతీయస్థా యి నేతలకు చేరడం లేదో, లేక వాస్తవాలను పక్కనపెట్టి వారిని తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం" అని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. కొందరు నేతలు ఓటర్ల ఫోటోలను బహిరంగంగా ప్రదర్శించడంపై సీఈసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# న్యూయార్క్‌లో కాల్పుల మోత ... ముగ్గురి మృతి

**న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ నైట్‌క్లబ్‌లో కాల్పుల ఘటన**

**ఈ ఘటనలో ముగ్గురు మృతి, మరో 8 మందికి తీవ్ర గాయాలు**

**క్లబ్‌లో జరిగిన ఓ గొడవే కాల్పులకు కారణమని పోలీసుల అనుమానం**

**పలువురు షూటర్లు పాల్గొన్నట్టు పోలీసుల నిర్ధారణ**

**నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్న అధికారులు**

**ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని వెల్లడి**

అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. న్యూయార్క్‌లోని బ్రూక్లిన్‌లో ఉన్న ఓ నైట్‌క్లబ్‌లో ఆదివారం తెల్లవారుజామున దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిలో పలువురు షూటర్లు పాల్గొన్నారని న్యూయార్క్ పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే, క్రౌన్ హైట్స్‌లోని ఫ్రాంక్లిన్ అవెన్యూలో ఉన్న 'టేస్ట్ ఆఫ్ ది సిటీ' అనే లాంజ్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3:27 గంటల సమయంలో ఈ కాల్పుల ఘటనపై తమకు సమాచారం అందిందని పోలీసులు తెలిపారు. లాంజ్‌లో జరిగిన ఓ చిన్న గొడవ చినికి చినికి గాలివానలా మారి కాల్పులకు దారితీసిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఘటనా స్థలం నుంచి పోలీసులు 36 బుల్లెట్ షెల్స్‌తో పాటు ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో మొత్తం 11 మంది బాధితులు కాగా, వారిలో ఎనిమిది మంది పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. వీరి వయసు 27 నుంచి 61 సంవత్సరాల మధ్య ఉంటుందని అధికారులు తెలిపారు. మరణించిన ముగ్గురూ పురుషులేనని నిర్ధారించారు. గాయపడిన ఎనిమిది మందిని స్థానిక ఆసుపత్రులకు తరలించగా, వారి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. "ఈ ఉదయం జరిగిన ఘటన చాలా దారుణమైనది. దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి, అసలేం జరిగిందో తేలుస్తాం" అని పోలీస్ కమిషనర్ జెస్సికా టిష్ మీడియాకు వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎవరినీ అదుపులోకి తీసుకోలేదని, నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కాగా, మూడు రోజుల క్రితం వర్జీనియాలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు పోలీసు అధికారులు గాయపడిన విషయం తెలిసిందే.

# బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!:విశాఖలో భట్టి కీలక వ్యాఖ్యలు..

**బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభ్యంతరం**

**మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు కట్టాలని స్పష్టీకరణ**

**నీటి వాటాలపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రమేనన్న భట్టి**

**విశాఖలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం**

**ఓట్ల తొలగింపుతో బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపణ**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు. అయితే, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు.

## 'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న భట్టి

ఇదే పర్యటనలో, భట్టి విక్రమార్క ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం పౌర హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చడం ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపించారు. ఈ విషయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు.



# అలా చేస్తే బేరింగ్‌లు దెబ్బతింటాయి: హరీశ్ రావు

**కాళేశ్వరం మోటార్లను ఉద్దేశపూర్వకంగా పాడుచేస్తున్నారని ఆరోపణ**

**రోజుకు రెండు మూడుసార్లు ఆన్, ఆఫ్ చేయడంతో బేరింగ్‌లకు ప్రమాదం అని వెల్లడి**

**మోటార్లు చెడిపోతే నెపం తమపై వేసేందుకే ఈ కుట్ర అని ఆగ్రహం**

**ప్రభుత్వాన్ని బీహెచ్ఈఎల్ కూడా హెచ్చరించిందన్న హరీశ్ రావు**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాజెక్టులోని మోటార్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసి, ఆ నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాళేశ్వరం పంపుహౌస్‌లలోని మోటార్లను రోజుకు రెండు నుంచి మూడుసార్లు అనవసరంగా ఆన్, ఆఫ్ చేస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇలా తరచూ విద్యుత్ సరఫరాను నిలిపివేసి, తిరిగి ప్రారంభించడం వల్ల మోటార్లలోని కీలకమైన బేరింగ్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్లు పాడైపోయిన తర్వాత, దానిని సాకుగా చూపి తమను బద్నామ్ చేయాలన్నదే ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) అధికారులు కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించారని హరీశ్ రావు గుర్తుచేశారు. మోటార్లను ఈ విధంగా ఆపరేట్ చేయడం సురక్షితం కాదని వారు స్పష్టం చేసినప్పటికీ, ప్రభుత్వం వారి సూచనలను పెడచెవిన పెడుతోందని ఆయన మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు.

# మహా రుద్ర యాగం లో పాల్గొన్న ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



నాగార్జునసాగర్: అక్షర కలం : ఆగస్టు17

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని సాయిబాబా మందిరంలో ఆదివారం నాడు నిర్వహించిన చండీ సహిత మహా రుద్ర యాగంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వీరితోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు రాంబాబు, ఈర్ల రామకృష్ణ ,జంగయ్య,నాగరాజు, స్థానిక సీ.ఐ శ్రీను నాయక్,ఎస్.ఐ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గచ్చీబౌలీ లిడ్ క్యాబ్ భూ ఆక్రమణలపై సర్వ శక్తులతో యుద్ధం చేద్దాం: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ






హైదరాబాద్: ఆగస్టు 17,( అక్షర కలం): గచ్చీబౌలీ

భూ ఆక్రమణలపై సర్వ శక్తులతో పోరాటం చేసి సాధించుకుందామని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ లోని రాంరెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ మిని కాన్ఫరెన్స్ హాల్ లో లిడ్ క్యాబ్ భూముల ఆక్రమణలపై సమీక్షా సమావేశాన్ని తెలంగాణ చర్మకారుల సంఘాల జెఏసి చైర్మన్ డా: ఆరేపల్లి రాజేందర్ ఆధ్వర్యాంలో తెలంగాణ చర్మకారుల సంఘాల జెఏసి కన్వీనర్ మొలుగు రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, అత్యంత విలువైన గచ్చీబౌలీ లిడ్ క్యాబ్ భూ ఆక్రమణలను ఒక ప్రణాళిక బద్దంగా సాధించుకోవడానికి నా జాతి కోసం సర్వ శక్తులను వడ్డిస్తానన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లోని మన జాతి వాళ్లు చర్మ సంబంధిత వ్యాపారాల్లో ఏంతో అభివృద్ధి సాధించారని గుర్తుచేశారు. అదే మన తెలుగు రాష్ట్రాల్లోని మన చర్మకార జాతి బిడ్డలు ఆర్థికంగా ఎదగలేక పోయారన్నారు. మన వాళ్లు ఆర్థికంగా లేకనే ఈ చర్మకార వ్యాపారం మన తెలుగు రాష్ట్రాల్లోని కమ్మ , వైశ్య , బ్రాహ్మణ, రెడ్డి, ముస్లీం జాతుల చేతిలోకి వెల్లాయని పేర్కొన్నారు. ఇటివలే రాష్ట్రంలో జరిగిన ఏస్సీ వర్గీకరణ జరుగుతున్న సమయంలో ఎస్సీల ఆర్థిక అంశాలపై చర్చలు జరిగాయన్నారు. ఇప్పటికి చర్మ వ్యాపార కులవృత్తులపై ఆధారపడి ఆర్థికంగా ఎదగని కుటుంబాలను గుర్తించి వారి అభివృద్ధి కోసం కలసి కట్టుగా కృషి చేస్తామన్నారు. ప్రస్తుత గచ్చీబౌలీ లిడ్ క్యాబ్ భూ ఆక్రమణపై అన్ని రాజకీయ పార్టీల మద్దత్తు కూడగట్టుకొని ఒక ప్రణాళిక బద్దంగా పోరాటం చేసి మన చర్మకార జాతి వృత్తి అస్తిత్వాన్ని నిలబెట్టుకుందామని పేర్కొన్నారు. “ తెలంగాణ స్టేట్ లెదర్ వర్కర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ మాట్లాడుతూ...లిడ్ క్యాబ్ భూ ఆక్రమణల సమీక్ష సమావేశానికి హజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం చర్మకార చేతి వృత్తి ధారులను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ స్టేట్ లెదర్ వర్కర్స్ ఫెడరేషన్ సంస్థ ఈ భూ ఆక్రమణలపై పోరాటం చేయడానికి నగరం నుండి వందలాది మంది పాల్గొంటామని పేర్కొన్నారు. ఈ ఉద్యమానికి ముందుండి నడుస్తున్న మందకృష్ణ అన్నకు మద్దతు గా ఉంటామన్నారు. ‘‘ఈ కార్యక్రమంలో మాదిగ మేదావుల ఫోరం కి చెందిన నాయకులు పల్లెల్ల వీరస్వామి, సాయిబాబా, బెజ్జంకి ‘‘రాంబాబు, ఓయు స్కాలర్ జాన్‘‘దర్శణం, కల్వల శంకర్ మంచిర్యాల, సతీష్ గుమ్మడి, మాదిగ మేధావుల ఫోరం రంగారెడ్డి జీల్లా అధ్యక్షుడు‘‘మీర్ పేట కార్పొరేటర్ బైగల్ల ఓం ప్రకాష్, మాన్ కార్ శివభయ్యా‘‘కీశోర్ సార్, కానుకూర్తి స్వామి‘‘తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా కప్‌లో గిల్‌కు నో ఛాన్స్?!

2025 ఆసియా కప్?కు సమయం దగ్గరపడుతోంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభమై, 28న ఫైనల్?తో ముగుస్తుంది. ఈ టోర్నీకి యూఏఈ వేదిక కానుంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు సెలక్టర్లకు సైతం జట్టు ఎంపిక సవాల్?గా మారనుంది. దీంతో జట్టు ఎలా ఉండనుంది? ఎవరెవరు చోటు దక్కించుకోనున్నారు? అవేవి ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ఆసియా కప్?కు టీమ్ఇండియా జట్టును ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్?లో చోటు దక్కకపోవచ్చని క్రీడా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇటీవల ముగిసిన అండర్సన్- తెందుల్కర్ సిరీస్?లో ఇంగ్లాండ్?పై గిల్ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్?లో అతడే టాప్ స్కోరర్. నాలుగు సెంచరీలు సహా 754 పరుగులు చేశాడు. అటు రోహిత్ రిటైర్మెంట్ తర్వాత కెప్టెన్? నియమితుడైన గిల్, సారథిగానూ ఆకట్టుకున్నాడు. అలా బ్యాటర్?గా, కెప్టెన్?గా రాణించినా గిల్?కు ఆసియాకప్‌లో మాత్రం ఆడే అవకాశం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం టీమ్ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. అతడి సారథ్యంలో గత కొన్ని సిరీస్?ల్లో టీమ్ఇండియా రాణిస్తోంది. అందుకే టీ20 జట్టులో ప్రయోగాలు చేయడానికి బీసీసీఐ సెలెక్టర్లు మొగ్గు చూపడం లేదట. టీ20ల్లో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ రాణిస్తున్నారు. ఈ జోడీ అద్భుత ఆరంభాలు అందిస్తుంది.అందుకే ఓపెనింగ్ జోడీని సెలెక్టర్లు మార్చే సాహసం చేయడం లేదని తెలుస్తోంది. మిడిలార్డర్ కూడా పటిష్ఠంగానే ఉంది. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకు సింగ్? ఉన్నారు. దీంతో మిడిలార్డర్?లో కూడా పోటీ తీవ్రంగా ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్ పేరును ఆసియా కప్? జట్టుకు పరిశీలించకపోవచ్చు! గిల్?తోపాటు యశస్వీ జైస్వాల్‌కు కూడా మొండి చెయ్యి ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అతడిని ప్రస్తుతం రెడ్ బాల్ క్రికెట్ మీద ఎక్కువ దృష్టి పెట్టమని సెలెక్టర్లు సూచించినట్లు ప్రచారం సాగుతోంది. అలాగే శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌కు కూడా ఈ ఆసియా కప్? జట్టులో స్థానం దక్కకపోవచ్చు. కానీ ఈ జట్టు కూర్పుపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే!ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్?లో సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్?తోనే భారత్ జర్నీ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్?కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికకానుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్ ఉంది. ఇక సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో ఒమన్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది టీమ్ఇండియా. 2026 టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. 2023లో వన్డే ఫార్మాట్?లో జరిగిన ఈ టోర్నీ ఈసారి టీ20 ఫార్మాట్లో అలరించనుంది. దీంతో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇందులో ఆడే ఛాన్స్ లేదు.

# చెన్నై సూపర్ కింగ్స్ పై అశ్విన్ ఆరోపణలు

స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన ఆరోపణలను ‘అసత్యం’ అని చెన్నై సూపర్ కింగ్స్ కొట్టిపారేసింది. %ఖూా% 2025లో డెవాల్డ్ బ్రెవిస్‌ను సంతకం చేయడానికి %జూఖ% ఫ్రాంచైజీ సీక్రెట్‌గా ఎక్కువ డబ్బులు ఇచ్చిందని అశ్విన్ సంచలన ఆరోపణలు చేశాడు. వాస్తవానికి, చెన్నై జట్టుకు గుర్జపనీత్ సింగ్ స్థానంలో ప్లేయర్ కావాలి, అతని స్థానంలో గత సీజన్‌లో డెవాల్డ్ బ్రెవిస్ ను సీఎస్కే తీసుకుంది. చాలా జట్లు ఈ యువ దక్షిణాఫ్రికా బ్యాటర్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవాలని కోరుకున్నాయి. కానీ చెన్నై సూపర్ కింగ్స్ ఎక్కువ డబ్బులు ఆఫర్ చేసి సఫారీ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకుందని అశ్విన్ ఆరోపించాడు. దీనిని సోషల్ మీడియాలో ‘మోసపూరిత ఒప్పందం’ అని కూడా పేర్కొన్నాడు. అశ్విన్ చేసిన ఆరోపణలను తప్పు అని చెన్నై సూపర్ కింగ్స్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా తేల్చింది. %శ%లో పోస్ట్ చేస్తూ, %జూఖ% ఫ్రాంచైజీ ఇలా రాసుకొచ్చింది. “డెవాల్డ్ బ్రెవిస్ %ఖూా% ప్లేయర్ రెగ్యులేషన్స్ 2025-2027, క్లాజ్ 6.6 ప్రకారం రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా అగ్రిమెంట్ చేసుకున్నాడు. దాంతో బ్రెవిస్‌ను నిబంధనలను అనుసరించి సంతకం చేశారని ఫ్రాంచైజీ నిర్ధారించింది.” 2025లో జట్టు డెవాల్డ్ బ్రెవిస్‌ను 2.2 కోట్ల రూపాయలకు తమ జట్టులో చేర్చుకుంది. గుర్జపనీత్ సింగ్‌ను వేలంలో కొనుగోలు చేసిన మొత్తం సైతం ఇదే. %ఖూా%లో రీప్లేస్‌మెంట్ నిబంధనల ప్రకారం, గాయపడిన ఆటగాడికి బదులుగా వేలంలో కొనుగోలు చేసిన దానికంటే ఎక్కువ మొత్తం ఏ ప్లేయర్‌కు ఇవ్వకూడదు. అదే సమయంలో, ఒక ఆటగాడిని సీజన్ మధ్యలో రీప్లేస్‌మెంట్‌గా తీసుకువచ్చినా, జట్టు మిగిలిన మ్యాచ్‌ల ప్రకారం ఆటగాడికి లభించే మొత్తంలో కోత విధించనున్నారని తెలిసిందే. తన యూట్యూబ్ ఛానెల్‌లో రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ, “ %ఖూా% 2025 రెండవ భాగం చాలా బాగుంది. డెవాల్డ్ బ్రెవిస్ కోసం 2-3 జట్లు ప్రయత్నించాయి. కానీ వారు ఎక్కువ డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. దాంతో రంగంలోకి దిగిన %జూఖ% బ్రెవిస్‌తో సంతకం చేసుకుంది. బ్రెవిస్ డిమాండ్ ఏమిటంటే, ‘నేను ఇప్పుడు జట్టులో చేరి బాగా ఆడుతున్నాను, కాబట్టి నాకు మరింత డిమాండ్ పెరిగింది. అందువల్ల, నాకు డిమాండ్ తగ్గట్లుగా డబ్బు ఇవ్వాలి.’ అని కోరాడు. యువ ఆటగాడితో బేరసారాలు చేసిన మాజీ ఛాంపియన్ సీఎస్కే డేవాల్డ్ బ్రేవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవడంలో విజయం సాధించింది. దాని ఫలితంగా %జూఖ% జట్టు బ్రెవిస్ రూపంలో ఒక బెస్ట్ ప్లేయర్‌ను పొందింది. కానీ రూల్స్ విరుద్ధంగా అతడికి రీప్లేస్‌మెంట్ అయిన ఆటగాడికి ఇచ్చే దాని కంటే సీఎస్కే ఎక్కువ చెల్లించి రూల్స్ బ్రేక్ చేసింది. బెస్ట్ ప్లేయర్‌ను సైతం దక్కించుకోవడంలో సఫలమైందని’ అశ్విన్ పేర్కొన్నాడు. అయితే అశ్విన్ నిరాధార ఆరోపణలు చేశాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ ఘాటుగా స్పందించింది.

# 10 ఫోర్లు, 4 సిక్సర్లతో విధ్వంసం

కరేబియన్ గడ్డపై పాకిస్తాన్ బౌలర్లను ఉతికి ఆరేశాడు ఓ ఆస్ట్రేలియా వికెట్ కీపర్, బ్యాటర్. అదిరిపోయే హాఫ్ సెంచరీ చేయడమే కాదు.. తన జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ ఆటగాడు వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పడమే కాదు.. ఇంకా 16 బంతులు మిగిలి ఉండగానే టోర్నమెంట్‌లో తన జట్టుకు తొలి విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సీపీఎల్ 2025లో రెండో మ్యాచ్‌ను కేవలం 59 బంతుల్లో 114 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. ఈ సమయంలో ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బెన్ మెక్‌డెర్మాట్ 10 ఫోర్లు, 4 సిక్సర్లతో అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించాడు. వెస్టిండీస్ కెప్టెన్ కూడా అజేయంగా అర్ధ సెంచరీ సాధించడం విశేషం. రెండవ మ్యాచ్ సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్, గయానా అమెజాన్ వారియర్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఆండ్రీ ఫ్లెచర్ జట్టు తరపున అద్భుతంగా బ్యాటింగ్ చేసి 41 బంతుల్లో 60 పరుగులు చేశాడు. ఫ్లెచర్ తన ఇన్నింగ్స్‌లో ఒక ఫోర్, ఐదు సిక్సర్లు బాదాడు. అతడితో పాటు యువ ఆటగాడు జైద్ గల్లీ 24 పరుగులు సాధించాడు. అమెజాన్ వారియర్స్ తరపున ఆల్ రౌండర్ డ్వేన్ ప్రిటోరియస్ నాలుగు ఓవర్లలో 43 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టగా.. ఇమ్రాన్ తాహిర్ రెండు వికెట్లు తీశాడు. బెన్ మెక్‌డెర్మాట్ ఈ 153 పరుగుల లక్ష్యాన్ని అత్యంత ఈజీగా కానిచ్చేశాడు. ఐదు వికెట్ల తేడాతో తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అమెజాన్ వారియర్స్ తొలి వికెట్‌ను ముందుగానే కోల్పోయింది. కానీ ఆ తర్వాత బెన్ మెక్‌డెర్మాట్, షాయ్ హోప్‌తో కలిసి రెండో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ భాగస్వామ్యంలో మెక్‌డెర్మాట్ 39 బంతుల్లో 75 పరుగులు చేసి భీకర ఇన్నింగ్స్ ఆడాడు. తన ఇన్నింగ్స్‌లో అమెజాన్ వారియర్స్ బౌలర్లలో ఎవరినీ వదిలిపెట్టలేదు. అలాగే ఈ ఇన్నింగ్స్‌లో డాషింగ్ బ్యాట్స్‌మెన్.. పాకిస్తాన్‌కు చెందిన అబ్బాస్ అఫ్రిది వేసిన ఒకే ఓవర్‌లో 21 పరుగులు చేశాడు. దీనితో పాటు అతడు నసీమ్ షాను బౌండరీలతో వెల్‌కమ్ చెప్పాడు. బెన్ మెక్‌డెర్మాట్ మాత్రమే కాదు.. షాయ్ హోప్ 56 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. అతడు తన ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. మెక్‌డెర్మాట్ వికెట్ పడిన తర్వాత కూడా.. ఓ ఎండ్‌లో హోప్ వేగంగా పరుగులు రాబట్టాడు. తన జట్టును 16 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించాడు. ఆపై ఆల్ రౌండర్ మొయిన్ అలీ 19 పరుగులు చేసి అవుటయ్యాడు. సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఆ జట్టు తరఫున అబ్బాస్ అఫ్రిది రెండు ఓవర్లలో 24 పరుగులకు రెండు వికెట్లు పడగొట్టగా.. నసీమ్ షా, ఫజల్హాక్ ఫరూఖీ, వకార్ సలాంఖేల్ చెరో వికెట్ తీశారు. ప్రారంభ ఓవర్లలో సెయింట్ కిట్స్ బౌలర్ నసీమ్ షా వేసిన ఓవర్‌లో బెన్ మెక్‌డెర్మాట్ క్యాచ్‌ను వదిలేశారు. ఆ సమయంలో అతడు 32 పరుగులు చేశాడు. ఆపై ఎవ్వరికీ ఛాన్స్ ఇవ్వకుండా బౌండరీల వర్షం కురిపించాడు.

# మ్యాక్స్‌వెల్

# విధ్వంసకర బ్యాటింగ్

సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఆఖరి టీ20లో గ్లేన్ మ్యాక్స్‌వెల్(36 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్‌ను ఆసీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 172 పరుగులు చేసింది.బ్రెవిస్(26 బంతుల్లో ఫోర్,6 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. రాసీ వాన్ డెర్ డస్సెన్(26 బంతుల్లో 3 ఫోర్లతో 38 నాటౌట్), రిస్టన్ స్టబ్స్(23 బంతుల్లో 2 ఫోర్లతో 25) రాణించారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు.అనంతరం ఆసీస్ 19.5 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసి గెలుపొందింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్‌తో పాటు మిచెల్ మార్ష్(37 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో కగిసో రబడా(2/32), క్వెన్ మఫకా(2/36) రెండేసి వికెట్లు తీయగా.. కోర్బిన్ బోచ్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు.చివరి 12 బంతుల్లో ఆసీస్ విజయానికి 12 పరుగుల అవసరం కాగా.. కోర్బిన్ బోచ్ సంచలన బౌలింగ్‌తో ఉత్కంఠ రేపాడు. 19వ ఓవర్‌లో బెన్ ద్వార్షాయిస్(1), నాథన్ ఎల్లిస్(0)లను ఔట్ చేసిన బోచ్ రెండు పరుగులు మాత్రమే ఇచ్చాడు. దాంతో ఆఖరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 10 పరుగులు అవసరమై మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ లుంగి ఎంగిడి వేసిన ఆఖరి ఓవర్‌లో మ్యాక్స్‌వెల్ తొలి రెండు బంతుల్లోనే (2, 4 ) 6 పరుగులు రాబట్టాడు. ఆ తర్వాతి రెండు బంతులు డాట్ కావడంతో చివరి రెండు బంతులకు నాలుగు పరుగులు అవసరమయ్యాయి. ఈ క్రమంలో మ్యాక్స్ బౌండరీ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

# పాండ్యా సన్‌రైజర్స్‌కు ఆడాల్సింది

మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయాల్సిందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. ఐపీఎల్ 2012కి ముందు హార్దిక్ పాండ్యా గురించి అప్పటి సన్‌రైజర్స్ హైదరాబాద్ మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పానని, కానీ అతను పట్టించుకోలేదన్నాడు. లక్ష్మణ్ తన మాట విని హార్దిక్ పాండ్యాకు అవకాశం ఇచ్చి ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోనే కొనసాగేవాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ కామెంట్రీ ప్యానెల్ నుంచి ఇర్ఫాన్ పఠాన్‌ను బీసీసీఐ తప్పించిన విషయం తెలిసిందే. స్టార్ క్రికెటర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడినట్లు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను విమర్శించడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడిందని ప్రచారం జరిగింది. కానీ హార్దిక్ పాండ్యా ఫిర్యాదుతోనే తనను కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలిగించారని ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పఠాన్ స్పష్టం చేశాడు. తనకు హార్దిక్ పాండ్యాకు ఎలాంటి గొడవలు లేవని, కెరీర్ ప్రారంభంలో అతనికి చాలా అండగా నిలిచానని చెప్పాడు.'క్రికెట్ వ్యాఖ్యాతగా విమర్శించడం మా పని. బాగా ఆడితే కొనియాడటం.. ఆడకపోతే విమర్శించడం కామెంటేటర్లుగా మా బాధ్యత. హార్దిక్ పాండ్యాతో నాకు ఎలాంటి గొడవలు లేవు. నా తర్వాత బరోడా నుంచి వచ్చిన ఆటగాళ్లందరికి మేం అండగా నిలిచాం. దీపక్ హుడా, కృనాల్ పాండ్యా, హార్దిక్ పాండ్యాల్లో ఎవరూ కూడా ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్ మాకు సాయం చేయలేదని చెప్పలేదు. 2012లో హార్దిక్ పాండ్యా గురించి సన్‌రైజర్స్ మెంటార్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పాను. కానీ ఆయన నా మాట పట్టించుకోలేదు. దాంతో 2012లో హార్దిక్ పాండ్యా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. నేను చెప్పిన మాట లక్ష్మణ్ విని ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడేవాడు.హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పుడు అతనికి నేను అండగా నిలిచాను. ముంబై అభిమానుల నుంచి వచ్చిన విమర్శలను తిప్పికొట్టాను. ఇక ఆటగాళ్లను కామెంటేటర్లు విమర్శించడం పెద్ద తప్పే కాదు. ప్రతీ ఆటగాడు విమర్శలు ఎదుర్కొనేవాళ్లే. సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్‌లు కూడా విమర్శలను ఎదుర్కొన్నవారే. కానీ కెప్టెన్సీ విషయంలో హార్దిక్ పాండ్యాపై విమర్శలు సరైనవి కావు.'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.

# శర్మకు మరో ఐదేళ్ల పాటు ఆడే సత్తా ఉంది

యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్

టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మకు మరో ఐదేళ్ల పాటు ఆడే సత్తా ఉందని చెప్పాడు. అతను ఫిట్‌నెస్ మెరుగుపర్చుకుంటే 45 ఏళ్ల వరకు ఆడగలడని తెలిపాడు. అతని ఫిట్‌నెస్‌పై విమర్శలు చేయడం ఆపేయాలని విమర్శకులకు సూచించాడు. మరో ఐదేళ్ల పాటు రోహిత్ జట్టులో కొనసాగేలా బీసీసీఐ చర్యలు తీసుకోవాలన్నాడు. నలుగురు సహాయకులను పెట్టి రోహిత్ శర్మను ప్రతీ రోజు ఉదయం 10 కిలోమీటర్లు పరుగెత్తించాలని చెప్పాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్లో రోహిత్ శర్మ ఆడిన ఇన్నింగ్సే అతని సామర్థ్యాన్ని తెలియజేస్తుందని యోగ్‌రాజ్ సింగ్ స్పష్టం చేశాడు. టీ20, టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ప్రస్తుతం 38 ఏళ్ల వయసులో ఉన్న రోహిత్ శర్మ.. వన్డే ప్రపంచకప్ 2027 వరకు కొనసాగడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీలతో బీసీసీఐ చర్చించనున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం ఈ ఇద్దరూ వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతారనే చర్చ కూడా జరిగింది. కుర్రాళ్లు రాణిస్తున్నప్పుడు రోహిత్, కోహ్లీల అవసరం భారత జట్టుకు లేదని కొందరు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రోహిత్ శర్మ గురించి మాట్లాడిన యోగ్‌రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'రోహిత్ శర్మ గురించి చాలా మంది అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారు. అతను మరో ఐదేళ్ల పాటు ఆడగలడు. అతను బ్యాటింగ్ చేసే తీరు ఎలా ఉంటుందంటే.. రోహిత్ ఆట ఒకవైపు అయితే.. మిగిలిన జట్టు అంతా మరోవైపు. అతన్ని ఇన్నింగ్స్ ఓవైపు.. మిగిలిన ప్రపంచం మరోవైపు అన్నట్లు అతని ఆట ఉంటుంది. ఈ దేశానికి రోహిత్ అవసరం మరో ఐదేళ్లు ఉంది. అతనికి నలుగురు కోచ్‌లను పెట్టి ప్రతీ ఉదయం 10 కిలోమీటర్లు పరుగెత్తించండి. అతను కావాలనుకుంటే 45 ఏళ్ల వరకు ఆడగలిగే సామర్థ్యం ఉంది.ఏ ఆటగాడైనా ఫిట్‌గా.. ఫామ్‌లో ఉండాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలి. ఎంత ఎక్కువ ఆడితే అంత ఫిట్‌గా తయారవుతారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో రోహిత్ శర్మ ఆడిన ఇన్నింగ్సే అతని సామర్థ్యం ఏంటో తెలియజేస్తోంది. ఒంటి చేత్తో జట్టును గెలిపించాడు. అలాంటి ఆటగాడి గురించి మాట్లాడే స్థాయి మీకు(విమర్శకులు) ఉందా? అతనిపై విమర్శలు చేసేందుకు సిగ్గుండాలి?'అని యోగ్ రాజ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ప్రశ్నలను కేసులతో అణచివేయలేరు

స్వేచ్ఛ, భావవ్యక్తీకరణలో భాగంగానే ప్రతి పౌరుడు తన అభిప్రాయాలను వేర్వేరు వేదికల ద్వారా వ్యక్తీకరిస్తుంటాడు. ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఒకప్పుడు గ్రామాల్లో రచ్చబండ, వీధుల్లో చర్చలు, ఆ తర్వాత కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, పత్రికలు వచ్చాయి. వేర్వేరు అంశాలపై తమ అభిమతానికి అనుగుణంగా అభిప్రాయాన్ని బహిర్గతం చేయడం ద్వారా ప్రజలు తమ వాదనలు/ సిద్ధాంతాలు/ అభిప్రాయాలను తెలియజేస్తారు. ఒక్కోసారి ఘటన తీరును బట్టి సోషల్ మీడియాలో స్పందన ఘాటుగానే ఉంటుంది. అంతమాత్రాన కేసు పెట్టేయడానికి వీల్లేదు. ఒక్కోసారి అలాంటి స్పందనలు పాలకుల నిర్ణయాల్లో మార్పుచేర్పులకు దారితీసే ఆస్కారం ఉంటుంది. చాకలి చేసిన వ్యాఖ్య తర్వాత రామాయణ గాథ అనూహ్యమైన మలుపు తిరుగుతుంది. అదేతీరుగా సోషల్ మీడియా పోస్టుల ప్రభావం పాలకుల నిర్ణయాల్లో మార్పులకు దోహదపడుతుంది. శాస్త్ర సాంకేతికతను పుణికిపుచ్చుకున్నాక సామాజిక మాధ్యమాల్లో అభిప్రాయాలు వెలిబుచ్చడం జోరుగా సాగుతున్నది. రాజకీయాలు జన జీవనంలో భాగమయ్యాయి కాబట్టి, సామాజిక మాధ్యమాల ద్వారానే అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు, జనం కూడా తమ అభిప్రాయాలు, వాటిపై ప్రతిస్పందనలు, వాదనలు, ప్రతివాదనలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఇటీవలి కాలంలో సోషల్ మీడియా పోస్టుల్లోని విషయాలపై స్పందించలేని పరిస్థితుల్లోనో లేక ఆ పోస్టుల్లోని అంశాలను జీర్ణించుకోలేని దుస్థితిలోనో పాలక పెద్దలు అదేపనిగా ఆ పోస్టులు పెట్టిన వాళ్లపై కేసులు నమోదు చేయడం సర్వసాధారణమవుతున్నది. ఇలా కేసులు పెట్టి జైళ్లకు పంపడం వంటి ఘటనలు ఏకపక్షంగా జరుగుతున్నాయనే విమర్శలూ లేకపోలేదు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు/ వ్యాఖ్యల వ్యవహారానికి సంబంధించిన కేసుల్లో నిందితులకు రిమాండ్ విధించే ముందు అర్నేష్‌కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసులో సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను సదరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్లు విధిగా అమలు చేయాలి. సోషల్ మీడియాలో పోస్టింగ్‌లపై పోలీసులు నమోదు చేసిన కేసుల్లో అర్నేష్ కుమార్ కేసు తీర్పులోని మార్గదర్శకాలను పాటించకుండానే పలువురు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు నిందితులకు చాలా రొటీన్‌గా రిమాండ్ విధిస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానాలు గుర్తించాయి. అందుకు ఇటీవల ఏపీ హైకోర్టు ఆ రాష్ట్రంలోని మెజిస్ట్రేట్ కోర్టులకు జారీచేసిన సర్క్యులరే నిలువెత్తు నిదర్శనం. స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేయకుండా అణచివేయాలనే పాలక ప్రభువుల ఎత్తుల్లో భాగంగా 'క్రిమినల్ లా' అస్త్రాన్ని సంధిస్తున్నారని సుప్రీంకోర్టు సైతం గుర్తించింది. క్రిమినల్ లాను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఈ ఏడాది మార్చి 28న ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ వర్సెస్ స్టేట్ ఆఫ్ గుజరాత్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పులోని మార్గదర్శకాలపై ఏపీలోని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లకు ఆ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) ఎస్.కమలాకరరెడ్డి సర్క్యులర్ జారీచేయడం గమనార్హం. భావవ్యక్తీకరణను అడ్డుకునేందుకు ప్రభుత్వాలు జరిపే ప్రయత్నాల్లో భాగంగా నమోదయ్యే కేసుల్లో కింది కోర్టులు యాథాలాపంగా రిమాండ్ ఆదేశాలు ఇవ్వడానికి వీల్లేదు. ప్రసంగం, రచన, కళాత్మక వ్యక్తీకరణలకు సంబంధించిన (3 నుంచి 7 ఏండ్లలోపు శిక్షకు వీలున్నవి) వ్యవహారాలపై కేసు నమోదుకు ముందు పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 179(3) ప్రకారం ప్రాథమిక విచారణ జరపాలి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు రిమాండ్ విధించే ముందు అర్నేష్ కుమార్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ కేసుల్లో సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలకు దర్యాప్తు అధికారి కట్టుబడి ఉన్నారో, లేదో సదరు మెజిస్ట్రేట్లు తప్పనిసరిగా పరిశీలించాలి. ఇవేవీ జరుపకుండా నిందితులను ఉన్నపళంగా రిమాండ్‌కు పంపడానికి వీల్లేదు. నిందితుడు ఇదే తరహా నేరాన్ని పునరావృతం చేసే అవకాశం ఉందా, అదివరకే బహుళ నేరాలకు పాల్పడ్డాడా, రిమాండ్‌కు తరలించకపోతే సాక్షులను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నాడా, అసలు సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందా, సాక్ష్యాలను తారుమారు చేస్తాడా.. వంటి అంశాలను మెజిస్ట్రేట్లు పరిశీలించాలి. ఈ నిబంధనలను జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు తు.చ. తప్పకుండా పాటించాలి. ఆ తర్వాతే సోషల్ మీడియా పోస్టుల కేసుల్లోని నిందితులను రిమాండ్‌కు తరలించే అంశంపై చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలి. సుప్రీంకోర్టు ఈ రెండు కేసుల్లో జారీచేసిన మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా అమలు చేయాలని ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ ఆ రాష్ట్రంలోని మెజిస్ట్రేట్లకు జారీచేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ సూచనలు, నిబంధనలను జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు అతిక్రమించినా లేదా ఉల్లంఘించినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సర్క్యులర్‌లో హెచ్చరించారు. శాఖాపరమైన విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు జారీచేసినవి కాబట్టి ఈ మార్గదర్శకాలు తెలంగాణ రాష్ట్రంలోని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లకూ వర్తిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడా సోషల్ మీడియా పోస్టులపై కేసులు నమోదు చేయడం ఇటీవలి కాలంలో ఎక్కువైంది. అర్నేష్ కుమార్ కేసులో (2014) సుప్రీంకోర్టు వెలువరించిన కీలక మార్గదర్శకాల ప్రకారం నచ్చని అంశంపై విమర్శ చేశారని చెప్పి ఎడాపెడా కేసులు పెట్టి ఇష్టం లేని వాళ్లను జైళ్లకు పంపడానికి వీల్లేదు. ఏడు సంవత్సరాల కంటే తక్కువ జైలు శిక్షపడే నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులను సాధారణంగా అరెస్టు చేసేయడానికి వీల్లేదు. వాస్తవానికి అర్నేష్ కుమార్ కేసు భార్యాభర్తల మధ్య వరకట్న వేధింపులకు సంబంధించినది. బీహార్‌కు చెందిన అర్నేష్‌కుమార్‌పై అతని భార్య.. సెక్షన్ 498(ఏ) వరకట్న వేధింపుల కేసు దాఖలు చేసింది. ఈ కేసులో అర్నేష్‌కుమార్ బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించారు. ఏడేండ్ల కంటే తక్కువ శిక్ష విధించే నేరాల్లో నిందితులను అరెస్ట్ చేయకూడదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఇలాంటి కేసుల్లోనే ఇలా చెప్పిన సుప్రీంకోర్టు సోషల్ మీడియా పోస్టులపైనా ఇదే తరహాలో స్పందించింది. ఇష్టం వచ్చిన రీతిలో కేసులు నమోదు చేయడానికి వీల్లేదని సీనియర్ జర్నలిస్ట్ ఆర్నాబ్ గోస్వామి కేసులో ఇలాంటి మార్గదర్శకాలనే వెలువరించింది. జీవిత తెలుగు జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై ఏపీ పోలీసులు నమోదు చేసిన కేసులో మెజిస్ట్రేట్ కోర్టు రిమాండ్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. టీవీ కార్యక్రమంలో జరిగిన చర్చలో ఎవరో వ్యక్తం చేసిన అనుచిత అభిప్రాయాన్ని ఆ చర్చలో పాల్గొన్నవారికి లేదా చర్చా కార్యక్రమాన్ని నిర్వహించిన జర్నలిస్టుకు ఆపాదించి పోలీసులు కేసు నమోదు చేయడం చెల్లదని తేల్చిచెప్పడాన్ని పాలక పెద్దలు గుర్తుంచుకోవాలి. ఏపీ రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై ఒక వ్యక్తి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పుడు జర్నలిస్ట్ కొమ్మినేని నవ్వారని చెప్పి మెజిస్ట్రేట్ రిమాండ్ ఉత్తర్వులు జారీచేయడం ఏమిటని సుప్రీంకోర్టు నిలదీసింది. అనేక ప్రజాహిత, ప్రభుత్వ వ్యతిరేకానుకూల కేసులకు సంబంధించిన అంశాలపై విచారణ జరుగుతుండగా న్యాయమూర్తులు కూడా ఏదో ఒక సందర్భంలో నవ్వుతారని, అంతమాత్రాన ఆ నవ్వును బట్టి కేసు విచారణ విషయంలో జరిగిన తప్పుగా ఆపాదిస్తారా? అని మండిపడింది. ఈ అంశంపై పాలకులు, పోలీసులు తర్జనభర్జన చేయాల్సిన అవసరం ఎంతగానో ఉంది. సోషల్ మీడియా పోస్టులను ఆధారంగా చేసుకొని నచ్చని అభిప్రాయం చెప్పారనే అక్కసుతో కేసులు నమోదు చేయడం, ఆపై రిమాండ్‌కు తరలించడం దేశ అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులకు వ్యతిరేకమని అందరూ గమనించాలి.




# డిజిపి జింతేందర్‌కు మాతృ వియోగం

**హైదరాబాద్,**

రాష్ట్ర డీజీపీ జితేందర్‌కు మాతృవియోగం కలిగింది. జితేందర్ తల్లి కృష్ణ గోయల్(85) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కృష్ణ గోయల్.. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మహాప్రస్థానంలో డీజీపీ తల్లి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కృష్ణ గోయల్ మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సంతాపం ప్రకటించారు. రాష్ట్ర డీజీపీ జితేందర్ మాతృమూర్తి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. జితేందర్ కుటు-ంబానికి ఇది తీరని లోటు- అని పేర్కొన్నారు. వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబసభ్యులకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# కన్నకొడుకును చంపిన తల్లి

## వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని దుశ్చర్య

**మెదక్,**

మెదక్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది.. వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని 25 ఏళ్ళ కన్న కొడుకుని తల్లి చంపేసింది. హత్యకు ప్రియుడు సైతం సహకరించారు. 9 నెలల తర్వాత అహ్మద్ పాషా (25) హత్య కేసును పోలీసులు ఛేదించారు. తూప్రాన్ (మం) వెంకటాయపల్లిలో ఘటన చోటు చేసుకుంది. యువకుడి మృతిపై ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో 9 నెలలుగా విషయం బయటపడలేదు. పోలీసులు వివిధ చోట్ల మృతుడి పోస్టర్లు అంటించడంతో ఓ వ్యక్తి గుర్తుపట్టి పోలీసులకు వివరాలు అందించారు. ఆ వ్యక్తి వివరాల ఆధారంగా తల్లిని విచారించగా బాగోతం బయటపడింది. పోలీసుల కథనం ప్రకారం.. గతేడాది నవంబర్ 23న తూప్రాన్ పరిధిలోని హల్దీ వాగులో ఓ వక్తి శవం బయటపడింది. ఎవరో మర్డర్ చేసినట్లు- అనుమానం వ్యక్తం చేశారు. దీంతో కేసు నమోదు చేసి ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. మృతుడికి సంబంధించిన ఫొటోలు వైరల్ చేశారు. పోలీసులకు కొన్ని సాంకేతిక ఆధారాలు దొరికాయి. వెంకటాయపల్లికి చెందిన 25 ఏళ్ల అహ్మద్ పాషాగా గుర్తించారు. ఎవరు చంపారు అనే కోణంగా దర్యాప్తు చేశారు. దీంతో షాకింగ్ విషయం బయటకు వచ్చింది. అహ్మద్ తల్లి రెహనా(48) చంపినట్లు తేలింది. ఆమె భర్త చిన్నప్పుడే చనిపోవడంతో.. భిక్షపతి(55) అనే వ్యక్తితో 15 ఏళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగించింది. ఈ విషయంలో తల్లి కొడుకుల మధ్య తరచూ గొడవలు చోటు- చేసుకునేవి. దీంతో ఆ తల్లి కొడుకు గొంతును తాడుతో బిగించి చంపేసింది. ప్రియుడితో కలిసి ఆ మృతదేహాన్ని వాగులో పారేసింది.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న విజయనగరం

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అనేక చర్యలు

## స్వాతంతంత్ర్య వేడుకల్లో మంత్రి శ్రీనివాస్

**విజయనగరం,**

జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి శ్రీనివాస్ తమ స్వాతంత్య్ర దినోత్సవ సందేశంలో పేర్కొన్నారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను, తద్వారా ఒనగూరే ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ రోజు నుంచే స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు 74 శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. విజయనగరంలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్పి వకుల్ జిందాల్, జెసి ఎస్.సేతు మాధవన్ స్వాగతం పలికారు. మంత్రి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ పెరేడ్‌ను పరిశీలించారు. శాంతి కపోతాలను ఎగురవేశారు. సాయుధ దళాలనుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా ప్రజలకు తమ స్వాతంత్య్ర దినోత్సవ సందేశాన్ని వినిపించారు. పోలీసుల కవాతును, డాగ్‌షో ను తిలకించారు. వేడుకలకు హాజరైన ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసుల నాయుడు, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మిా గజపతిరాజు, డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, తూర్పుకాపు ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి తదితర ప్రముఖులను పరిచయం చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శనలను, అగ్నిమాపక శాఖ విన్యాసాలను తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందిస్తున్న జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు- చేసిన స్టాల్స్‌ను సందర్శించి, ఉపకరణాలను పంపిణీ చేశారు. అన్న క్యాంటీ-న్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామన్నారు. ప్రతి ఇంటికీ ఒక ఎంటర్‌ప్రెన్యువర్ రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు- చేసి, పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధికి, ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా మన సాయుధ దళాల సత్తాను నిరూపించామని పేర్కొన్నారు. స్వాతంత్య్ర సమర యోధుల త్యాగాన్ని, మన జిల్లా ప్రముఖుల ఖ్యాతిని ఈ సందర్భంగా కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అలరించాయి. ముందుగా ప్రదర్శించిన పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టు-కున్నాయి. విజయనగరం కెజిబివి, జామి కెజిబివి, ఫోర్ట్ సిటీ- స్కూల్, చీపురుపల్లి బాలసదన్, వియ్యంపేట డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కొత్తవలస జెడ్‌పి పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. జామి కెజిబివికి మొదటి బహుమతి, బాల భవన్‌కు ద్వితీయ బహుమతి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులానికి తృతీయ బహుమతులు లభించాయి. ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రగతిని వివరిస్తూ శకటాల ప్రదర్శన జరిగింది. వ్యవసాయ శాఖ, సెర్ప్-గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యాశాఖ-సమగ్ర శిక్ష, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వైద్యారోగ్యశాఖ, గృహనిర్మాణశాఖ, విజయనగరం మున్సిపాలిటీ-, పరిశ్రమలశాఖ, ముఖ్య ప్రణాళికా శాఖ, స్త్రీ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా మొదలగు ప్రభుత్వ శాఖలు తమ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ శకటాలను ప్రదర్శించి ఆకట్టు-కున్నాయి. వీటిలో ఉత్తమ శకటాలుగా గ్రామీణ నీటి సరఫరా శాఖ, విజయనగరం మున్సిపాలిటీ-, జిల్లా పరిశ్రమల శాఖ శకటాలు ఎంపి-కై-, వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.

# విలేజ్ సర్వేయర్‌కు ఉత్తమ సేవా అవార్డు

**అనంతపురం,**

పుట్లూరు మండల పరిధిలోని మడ్డిపల్లి సచివాలయంలో విలేజ్ సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న ఆనంద ప్రసాద్ కు ఉత్తమ సేవ అవార్డు లభించింది. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా అనంతపురంలో ఆనంద్ ప్రసాద్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. మండలంలోని మిగతా విలేజ్ సర్వేర్లు ఆనంద ప్రసాద్ ను అభినందించారు.

# తహసిల్దార్‌కు పవన్ అవార్డు బహుకరణ

**కాకినాడ,**

యు కొత్తపల్లి మండల తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న జి చిన్నారావుకు శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ అవార్డును డిప్యూటీ- సీఎం చేతుల మీదుగా అందుకున్నారు. మండలంలో తహసిల్దారుగా చేస్తున్న సేవలకు గాను ఆయనకు ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు చిన్నారావుకు అభినందనలు తెలిపారు.

ఉద్యమకారులనుకనే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

# అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పకోలే

## కొందరు గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలలని చూశారు

## వ్యక్తిగత కక్షలకోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను

## అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్

**హైదరాబాద్,**

తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందేశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగించి, కార్యోన్ముకిన్ని చేసి యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడు అని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. కానీ ఈ పుస్తకావిష్కరణలకు రావాలంటే పదంపదం ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చానని, ఇంత గొప్ప అవకాశాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇచ్చారని అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని, తనకు వాళ్ల మీద ప్రయోగిస్తే తనకంటే మూర్ఖుడు మరొకరు ఉండరని అన్నారు. తాను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతానని, వాళ్ల పాపాన వాళ్లేపోతారని భావిస్తానన్నారు. తన గెలుపుతో గిట్టని వాళ్లకు దుఃఖం వచ్చిందని, తాను సంతకం పెడుతుంటే వాళ్లకు గుండెల్లో రాసినట్టు అయ్యిందని అన్నారు. అందాల పోటీల్లప్పుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడించామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మొకరించామని అన్నారు. కట్టడాలు ఎవరైనా కట్టొచ్చని, అందమైన భవనాలు అభివృద్ధి కాదని, పేదలకు సొంత ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవం నిలబెడుతున్నామని అన్నారు. ఒకనాడు సీఎంను చూడాలంటే గొప్ప సన్నివేశం. కానీ ఇప్పుడు ఎప్పుడైనా, ఎవరైనా కలవచ్చని అన్నారు. తాను జడ్పీటీసీ కాగానే కౌన్సిల్ వచ్చిందని, తర్వాత ఎమ్మెల్సీ అయ్యానని, తెలంగాణకి రెండో సీఎం అయ్యానని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం అన్నారు. తనకు రాజకీయాల్లో శత్రువులెవరూ లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను శత్రువుగా చూడాలన్నా ఆ వ్యక్తికి అంతటి స్థాయి ఉండాలని చెప్పారు. వ్యక్తిగత పగకోసం తన పదవిని అడ్డం పెట్టుకుంటే తనకన్నా మూర్ఖుడు ఇంకొకరు ఉండరని చెప్పారు. శత్రువులకు తన గెలుపే అసలైన శిక్ష అని అన్నారు. తాను కర్మ సిద్దాంతాన్ని నమ్ముతానన్న సీఎం రేవంత్.. ఎవడి పాపాలకు వాడే బలైపోతారని చెప్పారు. .తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే అసలైన విజయం అని అన్నారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరని..సర్వం కోల్పోయినా లక్ష్యం వైపు వెళ్తారని చెప్పారు రేవంత్. ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు- ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్ని తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ కోల్పోయారని అన్నారు.

# కాళేశ్వర..మేడిగడ్డను కూల్చే కుట్రలు

## కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు

## సిబిఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి

## బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్

**హైదరాబాద్,**

కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు- చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్ధాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు- చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా లేదా అనేది తేల్చాలి. పేలుళ్ల కోణంలో ఎందుకు విచారణ జరగలేదు. పేలుళ్లపై ఇప్పటివరకు ఎవరి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్

## శాంసన్?ను ట్రేడింగ్?లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్న కేకేఆర్

2026 ఐపీఎల్ ట్రేడింగ్ హీట్ ఇప్పట్నుంచే మొదలైనట్లు కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్ స్టార్ ప్లేయర్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీని విడిచిపెట్టేందుకు రెడీ అయ్యాడంటూ కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అతడిని చెన్నై సూపర్ కింగ్స్? జట్టు ట్రేడ్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ రేస్?లోకి మరో ఫ్రాంచైజీ వచ్చింది.కోల్?కతా నైట్?రైడర్స్ జట్టు శాంసన్?ను ట్రేడింగ్?లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. 2024లో జట్టును ఛాంపియన్?గా నిలబెట్టిన శ్రేయస్ అయ్యర్?ను కేకేఆర్ గతేడాది వదులుకుంది. దీంతో 2025 ఎడిషన్?లో ఆజింక్యా రహానే కెప్టెన్సీలో కోల్?కతా బరిలోకి దిగింది. కానీ, ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది.అందుకే కేకేఆర్ ఫ్రాంచైజీ కెప్టెన్



కోసం చూస్తోంది. ఈ క్రమంలోనే శాంసన్?ను తీసుకుంటే కెప్టెన్ సమస్య తీరిపోతుందని భావిస్తోంది. అందుకే రాజస్థాన్?కు కోల్?కతా భారీ ఆఫర్ కూడా ఇచ్చిందని సమాచారం. శాంసన్ ఒక్కడిని ఇస్తే, అతడికి బదులుగా తమ జట్టులో నుంచి ఇద్దరు ప్లేయర్లను ఇచ్చేందుకు కేకేఆర్ ఓకే చెప్పిందని తెలుస్తోంది. 2024 మెగావేలానికి ముందు రాజస్థాన్ శాంసన్?ను రూ.18 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఇప్పుడు అతడిని ట్రేడింగ్?లో వదులుకోవాలనుకుంటే, అంత మొత్తానికి సరిపడేంత ఆటగాళ్లనే తీసుకోవాలి. ఈ నేపథ్యంలో శాంసన్?ను ఇచ్చేసి, చెన్నై నుంచి రవీంద్ర జడేజా లేదా శివమ్ దూబెను తీసుకుంటామని అడిగిందట. కానీ సీఎస్కే మేనేజ్?మెంట్ దానికి నో చెప్పిందట.ఇక ఇప్పుడు కేకేఆర్ ఆఫర్? మాత్రం రాజస్థాన్కు కలిసొచ్చేలా ఉంది. తమకు ఇద్దరు ఆటగాళ్లతోపాటు ఇంకా క్యాష్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే కోల్?కతా రఘువంశీ, రమణ్?దీప్ సింగ్?ను వదులుకోవాలని అనుకుంటుందట. గత మెగావేలంలో రమణ్?దీప్?ను రూ.4 కోట్లకు, రఘువంశీని రూ.3 కోట్లుకు కొనుగోలు చేసింది. అంటే వీళ్ల విలువ రూ.7 కోట్లే. ఈ లెక్కన కేకేఆర్ ఆఫర్?కు రాజస్థాన్? ఓకే చెబితే, ఇద్దరు ప్లేయర్లతోపాటు రూ.11 కోట్ల క్యాష్ కూడా రిటర్న్ వస్తుంది.అలా శాంసన్?ను తీసుకొని అతడికే కేకేఆర్ కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే జట్టులో వికెట్ కీపర్ కొరత కూడా ఉంది. కాబట్టి అది కూడా సంజుకు కలిసొచ్చే అంశమే. అలాగే ఆర్ఆర్?కు ఫినిషర్ అవసరం ఉంది. అందుకే రమణ్దీప్ సింగ్ లేదా రఘువంశీని తీసుకొని బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉందనేది విశ్లేషకుల అంచనా. రమణ్దీప్ బ్యాటింగ్?తోపాటు బౌలింగ్ కూడా చేయడం ఎక్స్? ట్రా క్వాలిఫికేషన్. అందుకే రాజస్థాన్ ఈ ట్రేడింగ్?ను తెలివిగా వాడుకోవాలి ప్లాన్ చేస్తుందట!చెన్నై సూపర్ కింగ్స్? కూడా శాంసన్?ను తీసుకోవాలని ఆనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టులో రవిచంద్రన్ అశ్విన్? కూడా తనను వదిలేయాలని సీఎస్కేకు రిక్వెస్ట్ చేశాడట. ఈ క్రమంలోనే అశ్విన్?ను ఇచ్చి శాంసన్?ను చెన్నై తీసుకునే అవకాశాలు ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే!



## పాక్ సీనియర్ క్రికెటర్ల జీతాలు కట్!!

పాకిస్థాన్ క్రికెట్ జట్టు ఆటతీరు రోజు రోజుకు దిగజారిపోతోంది. గత కొద్ది రోజులుగా పేలవ ప్రదర్శనలతో సిరీస్?లను కోల్పోతుంది. రీసెంట్?గా వెస్టిండీస్?తో వన్డే సిరీస్ కోల్పోయింది. ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో తరచూ వైఫల్యాలు ఎదురవుతుండడంతో పాక్ క్రికెట్ బోర్డు సీరియస్?గా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి పీసీబీ సిద్ధమవుతోంది. జట్టులో సీనియర్ క్రికెటర్ల జీతాలను బోర్డు త్వరలోనే తగ్గించబోతోందని వార్తలు వస్తున్నాయి.ప్రస్తుతం పీసీబీ కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లకు భారీ మొత్తంలోనే చెల్లిస్తుంది.



గతేడాది జీతాలు కూడా పెంచింది. బాగా ఆడేగాలా ప్రోత్సహకాలు అందిస్తుంది. కానీ, ఆటగాళ్ల తీరు మాత్రం పేలవంగానే సాగుతోంది. ముఖ్యంగా గత రెండేళ్లుగా ప్రపంచ వేదికల్లో పాకిస్థాన్ ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. సిరీస్ సిరీస్?కూ గ్రాఫ్ పడిపోతుంది. దీంతో కాంట్రాక్ట్ ఆటగాళ్ల ఒప్పందం నుంచి కేటగిరీ ఎ లోని ప్లేయర్ల శాలరీల్లో కోత పెట్టాలని బోర్డు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సెంట్రల్ కాంట్రాక్ట్?లో ఉన్న ప్లేయర్లకు రెవెన్యూలో 3 శాతం ఇస్తున్నారు. దీంతో ప్లేయర్లకు భారీ మొత్తంలో ప్రస్తుతం శాలరీలు అందుతున్నాయి. కానీ ఈ రెవెన్యూ షేర్?ను నిలిపివేయాలని పాక్? బోర్డు ఆలోచన చేస్తుంది. ఇది జరిగితే, సీనియర్ ఆటగాళ్ల సంపాదన తగ్గిపోతుంది. ఇందులో బాబర్ అజామ్, రిజ్వాన్ వంటి స్టార్ ప్లేయర్లు శాలరీలు తగ్గవచ్చు! బోర్డు ఒప్పందం ప్రకారం ఒక ఆటగాడికి టెస్టు మ్యాచ్కు రూ. 12 లక్షలు లభిస్తుంది. అలాగే వన్డే మ్యాచ్?కు రూ. 6 లక్షలు, టీ20కి రూ. 4 లక్షలు చెల్లిస్తున్నారు. దీంతో ఏ కేటగిరీలోని క్రికెటర్లకు ప్రతినెలా రూ. 6.57 లక్షల పాకిస్థానీ రూపాయలు ఇస్తారు. ప్రస్తుతం బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ ఇద్దరే ఈ కేటగిరీలో ఉన్నారు. ఒకవేళ ఐసీసీ రెవెన్యూ వాటాను తొలగిస్తే, ఈ ఇద్దరు ఆటగాళ్లు ఎక్కువగా నష్టపోతారు.అయితే కొన్నినెలలుగా %ూజదీ% ఆటగాళ్లపై ఖర్చును పెంచింది. గత సంవత్సరంతో పోలిస్తే రిటైనర్షిప్ బడ్జెట్ కూడా పెరిగింది.



కానీ, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులను మాత్రం పెంచేలేదు. అదే సమయంలో బోర్డుకు ఆదాయం మాత్రం పెరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్?లో జరగడం వల్ల పీబీసీ కొంత వరకూ ఆదాయం కోల్పోయిందనే చెప్పాలి. ఈ టోర్నీలో భారత్ తమ మ్యాచ్?లు హైబ్రిడ్ మోడ్?లో ఆడింది. తాజాగా పాక్, విండీస్ పర్యటనలో మూడు వన్డే మ్యాచ్?ల సిరీస్? కోల్పోయింది. విండీస్?పై వన్డే సిరీస్? కోల్పోవడం పాక్?కు 34ఏళ్ల తర్వాత తొలిసారి ఇదే. ఈ సిరీస్?లో పాక్ తొలి మ్యాచ్?లో నెగ్గినా, తర్వాత రెండు వన్డేల్లో ఓడి సిరీస్? కోల్పోయింది. ఇలా రెండేళ్లుగా ఆటగాళ్ల ప్రదర్శన పడిపోవడంమే జీతం తగ్గించడానికి అతిపెద్ద కారణంగా తెలుస్తుంది.ఈ ఏడాది పాకిస్థాన్ మూడు టెస్టు మ్యాచ్?లు ఆడగా అందులో ఒక టెస్టులోనే నెగ్గింది. ఇక 11 వన్డేలు ఆడితే 2 మ్యాచ్?ల్లోనే విజయం సాధించారు. ఇక టీ20ల్లోనూ అదే ప్రదర్శన కనబర్చారు. 2025లో పాక్ ఇప్పటివరకు 14 మ్యాచ్?లు ఆడింది. అందులో 7 మ్యాచ్?లు నెగ్గగా, మరో 7 మ్యాచ్?లు ఓడింది. ఇక రీసెంట్?గా బంగ్లాదేశ్, వెస్టిండీస్పై ఓటమి పీసీబీని మరితం కోపానికి గురి చేసింది.

## కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ

### మరోసారి అదరగొట్టిన డెవాల్డ్ బ్రెవిస్

సౌతాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రేవస్ క్రికెట్ ప్రపంచాన్ని ఒక ఊపు ఊపేస్తున్నాడు. ఈ 22 ఏళ్ల యువ ఆటగాడు ఇప్పుడు ఆస్ట్రేలియాపై మూడో టీ20 మ్యాచ్లో మరో విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించాడు. కేవలం 26 బంతుల్లోనే 53 పరుగులు చేసి, తనదైన స్టైల్లో ఆస్ట్రేలియా బౌలర్లను ఉతికి ఆరేశాడు. ఈ ఇన్నింగ్స్లో ఏకంగా 6 భారీ సిక్సులు కొట్టడం విశేషం. జూనియర్ ఏబీ డివిలియర్స్ అని పిలుచుకునే బ్రేవస్, ఇదే సిరీస్లో ఇంతకుముందు ఓ సెంచరీ కూడా సాధించాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య మూడో, చివరి టీ20 మ్యాచ్ కైర్న్స్ మైదానంలో జరిగింది. ఈ సిరీస్ 1-1తో సమంగా ఉండటంతో, ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారింది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు కేవలం 49 పరుగులకే 3



వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అలాంటి క్లిష్ట సమయంలో నాలుగో స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన బ్రేవస్ మొదట నెమ్మదిగా ఆడాడు. తన మొదటి 10 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత గేర్ మార్చి, తర్వాతి 16 బంతుల్లోనే 42 పరుగులు సాధించి తన తుఫాన్ ఇన్నింగ్స్ను ముగించాడు. అతను కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, ఆస్ట్రేలియాపై అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన సౌతాఫ్రికా బ్యాట్స్మెన్గా తన రికార్డును తానే అధిగమించాడు. ఈ సిరీస్లో ఇంతకుముందు అతను 25 బంతుల్లోనే ఫస్ట్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్లో బ్రేవస్ బ్యాటింగ్ స్ట్రోక్స్లో హైలైట్ 10వ ఓవర్. ఆస్ట్రేలియా బౌలర్



ఆరోన్ హార్డీ వేసిన ఆ ఓవర్లో బ్రేవస్ ఒంటరిగా 26 పరుగులు సాధించాడు. ఆ ఓవర్లో ఒక వైడ్ బాల్ కూడా రావడంతో మొత్తం 27 పరుగులు వచ్చాయి. హార్డీ ఓవర్లో మొదటి రెండు బంతుల్లో కేవలం 2 పరుగులు మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత బ్రేవస్ వరుసగా నాలుగు సిక్సులు బాది ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. ఈ ఇన్నింగ్స్లో బ్రేవస్ 26 బంతుల్లో 203 స్ట్రైక్ రేట్తో 53 పరుగులు చేశాడు. ఇందులో ఒక ఫోర్, ఆరు సిక్సులు ఉన్నాయి. ఒకే సిరీస్లో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో, బ్రేవస్ భవిష్యత్తులో దక్షిణాఫ్రికా క్రికెట్కు ఒక గొప్ప ఆశాకిరణంగా మారనున్నాడు. అతని షాట్ సెలక్షన్స్, స్టైల్ చూస్తుంటే క్రికెట్ అభిమానులకు ఏబీ డివిలియర్స్ను గుర్తు చేస్తున్నాడు.



# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!

ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి.గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖిల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలాఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్



కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ొ%' అని



ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను.

అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

## ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లుఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అను భవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది.

ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.


## అదే నా ఆశ

సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్‌ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించిన ఆత్మసంతృప్తి ఉండదు.

# నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ వచ్చేస్తున్నాయ్!

## ట్రూక్ క్లారిటీ

హెడ్‌ఫోన్లు పెట్టుకుని పాటలు విన్నా, కాల్స్ మాట్లాడినా మనకు కావలసింది శబ్దంలో స్పష్టత. అది ఎంత బాగా ఉంటే మనం అంత హాయిగా ఎంజాయ్ చేయగలం. ఎలక్ట్రానిక్ సంస్థ ట్రూక్, 'క్లారిటీ 5' పేరుతో ఇటీవల ఒక హెడ్‌సెట్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చింది. మన మాటలు అత్యంత స్పష్టంగా వినిపించడం ఇందులోని ప్రత్యేకత. వీటిలో ఉండే సిక్స్ మైక్స్ ఎన్విరాన్‌మెంటల్ నాయిస్ కాన్సిలేషన్ టెక్నాలజీ చుట్టుపక్కల ఉన్న శబ్దాలు వినిపించకుండా మన మాట మాత్రమే వినిపించేలా చేస్తుంది. అవతలి గొంతునూ స్పష్టంగా వినగలిగేలా పని చేస్తుంది. దీనిలోని బ్లూటూత్ సాయంతో ఫోన్‌తో పాటు ట్యాబ్ లేదా కంప్యూటర్‌కు కూడా ఒకేసారి కనెక్ట్ అవ్వచ్చు. అంటే మనం ల్యాప్‌టాప్‌లో సినిమా చూస్తున్నాం. మరోవైపు కాల్ వచ్చింది. వెంటనే సినిమా ఆపి కాల్ మాట్లాడొచ్చన్నమాట. ఒకసారి చార్జింగ్ పెడితే పది గంటల పాటు పనిచేస్తుంది. ధర 1,499 రూపాయలు.




## షేర్వాణీ కొత్తగా

పండగలూ, ప్రత్యేక సందర్భాల కోసం ఆడపిల్లలకు బోలెడు డ్రెస్సులుంటాయి. లాంగ్ గౌన్లు గాగ్రాల నుంచి లంగావోణీ చీరల దాకా సందడి చేసే దుస్తులెన్నో వరసకడతాయి. కానీ కాస్త పెద్ద వేడుకకు కొత్తగా వేసుకోవాలంటే అబ్బాయిలకు అసలైన ఆప్షన్ షేర్వాణీ ఒక్కటే. దానికి కాస్త వెరైటీ జోడిస్తే ఎప్పుడూ వేసుకునే డ్రెస్సే కదా అనిపించదు. అందుకే జేడ్ బై ఎంకే సంస్థ 'ఆయాజ్ కోట్' పేరిట టూ పీస్ షేర్వాణీని రూపొందించింది. కుర్తీపై కోటు ఉన్నట్టుగా విభిన్నంగా కనిపించే దీనికి అడుగున కోటుకన్నా భిన్నమైన అస్తరును వేశారు. లోపలి, బయటి చొక్కాలకు ప్రత్యేకంగా కనిపించేలా పైపింగ్ చేశారు. దీనికి తెలుపు రంగు స్లిమ్‌ఫిట్ ప్యాంటు జోడించారు. మొత్తంగా చూడగానే ఫ్యాషనబుల్‌గా, విభిన్నంగా కనిపించే ఈ షేర్వాణీ సెట్ ధర రూ.96,400. ద్వారా కొనుగోలు చేయొచ్చు.

## డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్‌యీడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లోమసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు.
%ఎశీబఝిఅతీశీఎశీఱఎం.ఙశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.





## లూయీ విటోన్ నగ

ప్రముఖ ఫ్రెంచి లగ్జరీ ఫ్యాషన్ సంస్థ లూయీ విటోన్ తనదైన శైలిలో నగలనూ తయారు చేస్తున్నది. ఇటీవల ఈ బ్రాండ్ నుంచి 'గ్రేస్' పేరిట విభిన్నమైన డిజైన్‌తో ఒక వజ్రాల నెక్లెస్ మార్కెట్లోకి వచ్చింది. బుగాటీ కట్‌గా పిలిచే ఒక ప్రత్యేకమైన కటింగ్ పద్ధతిని దీనిలోని వజ్రాలను మలిచేందుకు వాడారు. గ్రీకు కథల్లో కనిపించే ఫొనిక్స్ పక్షిని పోలిన ఆకృతిలో ఈ నెక్లెస్‌ను రూపొందించారు. మెడలో అందంగా అమరేలా, రెండు 'వి' అక్షరాల కలయికగా దీన్ని డిజైన్ చేశారు. గొలుసులోని డిటాచబుల్ పెండెంట్ తయారీకి తూర్పు ఆఫ్రికా గనుల్లో లభ్యమైన 65 క్యారెట్ల పచ్చను ఉపయోగించారు. అపార నైపుణ్యం కలిగిన శ్రామికులు రెండువేల గంటల పాటు కష్టపడితేనే ఈ గొలుసు తయారవుతుంది. మరిన్ని వివరాలకు లో వెళ్లాలి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# త్రిశక్తులతో ఆసక్తిగా కేబీసీ


కౌన్ బనేగా కరోడ్‌పతి(కేబీసీ)–17 కి హోస్ట్‌గా వ్యవహరిస్తున్న అమితాబ్ బచ్చన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఎపిసోడ్ నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన భారత రక్షణ దళాల ప్రతినిధులతో ముచ్చటించారు. ఇండియన్ ఆర్మీ నుంచి కల్నల్ సోఫియా ఖురేషి, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, ఇండియన్ నేవీ కమాండర్ ప్రేరణ దియోస్థలీ హాట్ సీట్లో కూర్చొని అమితాబ్ బచ్చన్‌తో సంభాషించారు. దానికి సంబంధించిన ప్రోమోను సోని ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్ తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఆ ప్రోమోలో సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు ఆపరేషన్ సిందూర్ సరైన సమాధానమ న్నారు. కేవలం 25 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్‌ను ముగించామని వ్యోమికా సింగ్ వివరించగా, ఏ ఒక్క పౌరుడికి హానీ కలుగకుండా పాకిస్థాన్‌కు చెందిన తొమ్మిది టెర్రర్ క్యాంపులపై దాడులు విజయంతం చేసినట్లు ప్రేరణ దియోస్థలీ పేర్కొన్నారు. ఇది కొత్త ఆలోచనలతో కూడిన భారతదేశమని సోఫియా ఖురేషి తెలుపగా షోలోని ఆడియన్స్‌తో పాటు అమితా బచ్చన్ కూడా 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలు చేశారు. ఈ పూర్తి ఎపిసోడ్ మరికొద్దిరోజుల్లో ప్రసారం కానునట్లు సమాచారం.



# వాళ్లంతా మర్యాద లేనివాళ్లే!

ఏ విషయమైనా కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడటం కంగనా రనౌత్ స్టయిల్. వ్యక్తిగత విషయాలతోపాటు సినీ పరిశ్రమ, దేశంలో జరుగుతున్న ఘటనలపై తరచూ స్పందిస్తుంటుంది. తాజాగా, సినిమా సెట్లలో నటీమణుల పట్ల ఇతరులు వ్యవహరించే తీరుపై కాస్త ఘాటుగానే స్పందించింది. పరిశ్రమలోని చాలామంది నటులు.. హీరోయిన్ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తారనీ, అలాంటి అనుభవాలు తనకూ ఇబ్బంది కలిగించాయని చెప్పుకొచ్చింది. తాజాగా, ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'నేను ఎక్కువమంది హీరోలతో పని చేయలేదు. కానీ, నేను పనిచేసిన వాళ్లలో చాలామంది 'మర్యాద తెలియని' వాళ్లే!" అంటూ మండిపడింది కంగనా. అయితే, ఇది కేవలం లైంగిక వేధింపుల గురించి మాత్రమే కాదనీ.. సెట్‌కు ఆలస్యంగా రావడం, మర్యాదగా ప్రవర్తించకపోవడం, హీరోయిన్లను కించపరచడం, వారికి చిన్న కారావ్యాన్ ఇవ్వడం.. ఇలాంటివన్నీ మర్యాదలేని వ్యవహారాలేనని కంగనా అభిప్రాయడింది. "వీటన్నిటినీ నేను చాలా వ్యతిరేకించేదాన్ని.








# హీరోగా తేజ తనయుడు? హీరోయిన్‌గా స్టార్ కిడ్?

కొత్తవాళ్లను పరిచయం చేయడంలో దిట్ట దర్శకుడు తేజ. చిత్రం, నువ్వు–నేను, జయం చిత్రాలే అందుకు ఉదాహరణ. ఆయన ద్వారా పరిచయమైన ఎందరో నటీనటులు స్టార్లుగా కొనసాగిన విషయం తెలిసిందే. త్వరలో తన కుమారుడు అంకితోవ్ తేజ్‌ని హీరోగా పరిచయం చేయనున్నారట తేజ. ప్రస్తుతం అంకితోవ్ యాక్టింగ్ కోర్స్ చేస్తున్నట్టు తెలుస్తున్నది.మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. సూపర్‌స్టార్ కృష్ణ మనవరాలు, ఘట్టమనేని రమేష్‌బాబు కుమార్తె అయిన భారతిని ఈ సినిమా ద్వారా కథానాయికగా పరిచయం చేయనున్నారట తేజ. ఓ అందమైన ప్రేమకథతో ఈ సినిమా రూపొందనున్నదని సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెలుగు చూడనున్నాయి.

# రూల్ బ్రేక్ చేసే రొమాంటిక్ కామెడీ

'ఈ సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్. కుటుంబ సమేతంగా చూసి ఎంజాయ్ చేయాల్సిన సినిమా ఇది. పేరుకు తగ్గట్టే అందరి హృదయాలనూ ఆనందంలో ముంచెత్తే సినిమా 'సుందరకాండ' ' అని నారా రోహిత్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'సుందరకాండ'. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకుడు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మాతలు. ఈ నెల 27న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో నారా రోహిత్ మాట్లాడారు.



# మిత్రులే.. శత్రువులుగా!

చరిత్రకు కాల్పనికతను జోడిస్తూ.. ఎన్నో సినిమాలు, వెబ్‌సిరీస్‌లను నిర్మించారు. కళ్లారా చూడని కాలానికి కట్టు కథలు అల్లి చెప్పడంతో.. ప్రేక్షకులూ వాటికి బ్రహ్మరథం పట్టారు. 'బ్లాక్‌బస్టర్' స్థాయిని కట్టబెట్టారు. అయితే, తెలుగు రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన ఇద్దరు ముఖ్యనేతల జీవితాలకు ఫిక్షన్‌ను జతచేస్తూ.. కథను అల్లుకున్నాడు దర్శకుడు దేవా కట్టా. చంద్రబాబు-వైఎస్ఆర్ స్ఫూర్తితో 'మయసభ' వెబ్‌సిరీస్‌ను ఇద్దరు దర్శకులు తెరకెక్కించారు. నిజజీవిత పాత్రలకు కాల్పనికతను జోడిస్తూ.. కొత్త పంథాలో సిరీస్‌ను నిర్మించారు. అదే సమయంలో తెలుగులో ఎప్పటినుంచో ఉన్న 'పొలిటికల్ డ్రామా'ల కరువునూ తీర్చారు. మొత్తం 9 ఎపిసోడ్స్‌గా సోనీలివ్‌లో స్ట్రీమింగ్‌కు వచ్చిన ఈ సిరీస్.. రికార్డు వ్యూస్ దక్కించుకుంటున్నది. 80-90లలో దేశ-రాష్ట్ర రాజకీయాల్లో వచ్చిన మార్పులను కళ్లకు కడుతున్నది.

# ఇదేనా జగన్ మార్క్ దేశభక్తి: సోమిరెడ్డి

**అమరావతి,**

మాజీ సిఎంగా జగన్ పంద్రాగస్ట్ రోజు జాతీయ జెండా ఎగరేయకపోవడం దారుణమని, ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గన్‌రెడ్డీ.. ఎందుకంత అహంకారమని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఈమేరకు ఆయన సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. లక్షల మంది ప్రాణాలర్పించి స్వాతంత్ర్యం సాధించిన రోజు గుర్తు లేదా? అని నిలదీశారు. జగన్.. మీరు ఒక పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం విషయమైనా గుర్తుందా? పులివెందుల ఫలితంతో అసహనంగా ఉంటే మాత్రం జాతీయ పండగ మరిచిపోతారా? మీ రాజకీయ జీవితంలో ఇదో బ్లాక్ మార్క్ అని సోమిరెడ్డి మండిపడ్డారు.

# స్త్రీశక్తి పథకంతో మహిళలకు భరోసా

## ఆనాడు ఎన్టీఆర్..నేడు బాబు కృషి అభినందనీయం

## మాజీమంత్రి పీతల సుజాత వెల్లడి

**అమరావతి,**

ఆడబిడ్డలను వృద్ధిలోకి తీసుకురావాలన్న సిద్ధాంతమే తెలుగుదేశం పార్టీ విధానమని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఛైర్ పర్సన్, మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ మహిళల హక్కుల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా అనే విత్తనం వేసి.. నేడు కోటి మంది మహిళలు వాళ్ల కుటుంబాలకు ఆసరగా నిలిచేలా చేశారని ఆమె కొనియాడారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏదైనా చేస్తారని, అద్భుతాలు సృష్టిస్తారని పీతల సుజాత ధీమా వ్యక్తం చేశారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు రాష్ట్ర మహిళల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన కానుక స్త్రీ శక్తి పథకమని పేర్కొన్నారు. రాఖీ పండుగలా ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహిళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టు-కుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీ-ఎం బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకంపై విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు. వైఎస్ భారతి కూడా జీరో ఛార్జీతో పులివెందుల నుంచి అమరావతికి రావొచ్చని సుజాత చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. ఒక్కరికే పరిమితం చేశారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం, రహదారుల విస్తరణ వంటి అనేక కార్యక్రమాలను వేల కోట్లతో చేపడుతున్నట్లు-పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో మరిన్ని పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తామని సుజాత స్పష్టం చేశారు

# బస్సు ప్రయాణంలోనూ మోసమా?

## ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్మేది

## వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి

**విశాఖపట్నం,**

ఉచిత బస్సు పేరుతో మహిళా ఆశలను బస్ టైర్ల కింద తొక్కేశారంటూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. శనివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళను మోసం చేశారంటూ చంద్రబాబు సర్కార్‌ని నిలదీశారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ మహిళను మోసం చేశారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 16రకాల బస్సులు ఉంటే కేవలం ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఎన్నికలు ముందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో ప్రయాణం చేయొచ్చంటూ హామీ ఇచ్చారు. శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారు. మహిళలను మోసం చేయడం సూపర్ హిట్ నా..?. చీఫ్ మినిస్టర్ అంటే చంద్రబాబు చీటింగ్ మాస్టర్‌గా మారారు. కూటమి ప్రభుత్వం అంటే కోతల ప్రభుత్వంగా మారిందని వరుదు కల్యాణి దుయ్యబట్టారు. 16పదహారు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళలకు అనుమతి ఇవ్వాలి. పది 15 బస్సులు మారితే గానీ తిరుపతి వెళ్లడం సాధ్యం కాదు. లగేజీతో మహిళలు 15 బస్సులు మారి తిరుపతి వెళ్లగలరా..?. తిరుపతి శ్రీకాళహస్తి కాణిపాకం అన్నవరం, విజయవాడ నో ఫ్రీ బస్.. రెండున్నర కోట్ల మంది మహిళను మోసం చేశారు. చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానాల ఖర్చు తగ్గించుకుంటే మహిళలు అందరూ అన్ని బస్సల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చని అంటూ వరుదు కల్యాణి కళ్యాణి వ్యాఖ్యానించారు. లోకేష్ మీ మేనత్తలు ఏనాడైనా మీ నాన్నకు రాఖీలు కట్టారా?. మీ ఇంటి శుభకార్యాల్లో మీ మేనత్తలను మీ నాన్నా పిలిసారా?. హెరిటేజ్‌లో ఎంత వాటా మీ నాన్న మీ మేనత్తలకు ఇచ్చారు?. మహిళా గౌరవం గురించి మాట్లాడే అర్హత లోకేష్‌కు ఉందా?. పవన్ కళ్యాణ్ తల్లిని పది కోట్లు-ఖర్చు చేసి లోకేష్ తిట్టించలేదా? అంటూ వరుదు కల్యాణి ప్రశ్నించారు.

# మరోమారు పోలవరం కాఫర్ డ్యామ్‌కు దెబ్బ

**పోలవరం,**

గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్‌కు వరదనీరు పోటెత్తింది. దీంతో ఎగువ కాఫర్ డ్యాంలో కొంత భాగం పాడైనట్టు- తెలుస్తోంది. 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతున కాఫర్ డ్యాంకు డ్యామేజ్ వాటిల్లినట్టు-చెబుతున్నారు. ఇప్పటికే 2022 ఆగస్ట్ భారీ వరదలకు ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్ కొంతమేర దెబ్బతింది. దిగువన బట్రస్ డ్యాం నిర్మాణం, ఎగువన ఎత్తు, వెడల్పు పెంచిన చోటే ఇప్పుడు కొంతమేర నిర్మాణం దెబ్బతిన్నట్టు- సమాచారం. అయితే, దీనివల్ల పెద్దగా నష్టం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు కూడా పూర్తి చేసినట్టు- అధికారులు వెల్లడించారు. కాపర్ డ్యాం నుంచి సీపేజ్ కొనసాగుతుండడంతో.. ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేస్తూ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు- తెలుస్తోంది.

# జిల్లాలో ఉగ్ర కదలికలతో ఉలిక్కిపాటు

ధర్మవరంలో నూర్ మహ్మద్ షేక్ అరెస్ట్
జేషే మహ్మద్ ఉగ్రవాదులతో లింకులు
అరెస్ట్ చేసి జైలుకు తరలించిన పోలీసులు

**శ్రీసత్యసాయి**

జిల్లా కేంద్రంలో ఉగ్ర కదలికలతో తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. అయితే.. ఇప్పటికే ఉగ్రవాది నూర్ మహమ్మద్ షేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏపీలో ఉగ్ర కదలికలపై నిఘావర్గాలు, ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టారు. ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్‌కు పాకిస్తాన్‌కు చెందిన జైషే మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థతో లింకులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) గుర్తించింది. భారతదేశంలో నిషేధించిన ఉగ్రవాద సంస్థలకు చెందిన వాట్సప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నట్లు- ఐబీ అధికారులు పేర్కొన్నారు. ముస్లిం యువతను అతడు ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు- అధికారులు చెబుతున్నారు. ఆన్‌లైన్ కాల్స్ ద్వారా పాకిస్తాన్‌లోని జైషే మహమ్మద్, ఇతరులతో మాట్లాడినట్టు- వివరించారు. అలాగే.. ఏపీలో ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(సిమి) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న స్టూడెంట్స్‌ను గుర్తించినట్లు- అధికారులు చెప్పారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం యువకుడు నూర్ మహ్మద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

## విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి



**అమరావతి,**

వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరోక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. భారత వాతావరణ శాఖ సూచన మేరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్ దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని చెప్పింది. వీటి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు- కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. ఇక రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే వీటితో పాటు-ఈదురు గాలులు వీచే అవకాశం ఉందంది. ఈ నేపథ్యంలో మంగళవారం వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని మత్స్యకారులకు సూచించింది. అలాగే ఈదురు గాలులతోపాటు- భారీ వర్షాల నేపథ్యంలో చెట్ల కింద, శిథిలావస్థలోనున్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండ వద్దని ప్రజలకు రాష్ట్ర విపత్తుల సంస్థ హెచ్చరించింది. అదే విధంగా లోతట్టు- ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇక అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. సోమవారం అంటే ఆగస్టు 16.. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

## రేపు ప్రధాని మోడీతో భేటీ

**న్యూఢిల్లీ,**

:భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే

**నాగార్జునసాగర్**

అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. నిడమనూరు మండలంలోని జంగాలవారి గూడెంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనం, రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలు గూడు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా చేయూత అదిస్తుందన్నారు. ఇల్లు మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని, అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి వల్లబ్ రెడ్డి, ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, రూపని కృష్ణయ్య, షేక్ జానీ పాషా, శిరీషాల యాదగిరి, డీలర్ సైదాచారి పాల్గొన్నారు

# యూరియా బాధలు పట్టని సర్కార్

## ఎక్స్ వేదికగా వీడియో షేర్ చేసిన హరీష్ రావు

**హైదరాబాద్ ,**

రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం అన్నదాతలు పడరాని పాట్లు- పడుతున్నా..ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని బిఆర్ఎస్ మండిపడింది. ఒక్క యూరియా బస్తా కోసం నిద్రాహారాలు మాని రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద పడిగాపులు గాస్తున్నారు. భారీ క్యూలైన్‌లో నిల్చున్నప్పటికీ చివరి రైతు వరకు దొరుకుతుందో.. దొరకదో తెలియని అయోమయ పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థకు సంబంధించిన వీడియోను మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ముసురు వానలో రైతన్నలు రోడ్డెక్కితే.. రేవంత్ సర్కార్ మాత్రం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో అన్నదాత కలత చెందుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. యూరియా కూడా సరఫరా చేయలేని దిక్కుమాలిన ప్రజాపాలన ఇది అని నిప్పులు చెరిగారు. అభయహస్తం కాదు.. రైతన్నల పాలిట భస్మాసుర హస్తం అయ్యింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు విమర్శించారు.

# కేసు పేరుతో మహిళకు వేధింపులు

## ఎస్ రాజశేఖర్‌ను సస్పెండ్ చేసిన ఎస్పీ

**ధర్మవరం,**

ప్రజలకు రక్షణ ఇవ్వాల్సిన బాధ్యతాయుత పదవిలో ఉన్నాడు. అలాంటి వ్యక్తి బుద్ధి గడ్డి తింది. ఓ మహిళను లైంగిక వేధింపులకు గురి చేయడంతో ఉన్న పోలీస్ ఉద్యోగం కాస్తా ఊడింది. ఈ ఘటన శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా అడవి బ్రాహ్మణ పల్లి తండాకు చెందిన గిరిజన మహిళ వ్యక్తిగత కారణాలతో భర్తతో విడాకులు తీసుకుంది. విడాకుల సందర్భంగా తనకు తగిన న్యాయం జరగలేదని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కింది. ఈ క్రమంలో కానీపట్నం ఎస్ఐ రాజశేఖర్‌కు తన గోడు వెల్లబోసుకుంది. ఐతే అతను సానుకూలంగా స్పందించకపోగా.. ఆమెపై కన్నేశాడు. ఈ క్రమంలోనే ఫోన్ నంబర్ తీసుకున్నాడు. కేసు వంకతో ఆమెకు నిత్యం ఫోన్ చేసేవాడు రాజశేఖర్. అందులో అసభ్యంగా మాట్లాడేవాడు. లైంగికంగా లొంగదీసుకునేందుకు ప్రయత్నించాడు. ఏకంగా పలుమార్లు వీడియో కాల్ కూడా చేశాడు. ప్రయివేట్ పార్ట్స్ చూపిస్తూ అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ క్రమంలో అసలే వ్యక్తిగత సమస్యలతో ఇబ్బంది పడుతున్న మహిళకు మరింత నరకం కనిపించింది. దీంతో పోలీస్ ఉన్నతాధికారులకు విషయం తెలిపింది. ఎస్సై రాజశేఖర్ అసభ్య వీడియో కాల్ రికార్డ్స్ కూడా వారి ముందు ఉంచింది. ఈ విషయంపై స్పందించిన జిల్లా ఎస్పీ వీ.రత్న ఎస్ఐ రాజశేఖర్‌ను వెంటనే వీఆర్‌కు తరలిస్తూ ఆదేశాలు జారీ చేశారు. శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. విచారణలో ఎస్ఐ రాజశేఖర్ అసభ్య వ్యవహారం నిజమని నిగ్గుతేలింది. ఫలితంగా ఆయన ఉద్యోగం ఊడింది. అంతే కాదు భార్యతో గొడవ పడి.. కానీపట్నంలోనే ఓ అద్దెభవనంలో బస చేస్తూ ఈవ్ టీజరయ్యాడని ప్రచారం జరుగుతోంది. ఎస్పీ రత్న.. సకాలంలో స్పందించి ఓ మహిళకు జరిగిన అన్యాయంపై పోలీసులను కూడా వదిలిపెట్టనందుకు శ్రీసత్యసాయి జిల్లా ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి

**హైదరాబాద్,**

నక్సలైట్లే దేశ భక్తులని కొంత మంది అర్బన్ నక్సలైట్లు- చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలైట్లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం.. నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం.. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా.. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు- తుపాకీ గొట్టం ద్వారా సాధించినది ఏమిటి? అని ప్రశించారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. అయితే, భారతదేశంలో నక్సలిజం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యింది అని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు.. అపరేషన్ కాగార్ ఆపాలని కోరారు.. రేవంత్ రెడ్డికి నక్సలిజంపై ద్వంద విధానం ఉంది.. రాష్ట్రంలో నక్సలైట్స్ పై నిషేధం విధించారు.. కేంద్రం మాత్రం చర్చలు జరపాలని అంటారు అని ఎద్దేవా చేశారు.

# అమరావతి నిర్మణంలో మరో పరిణామం

## స్టార్టప్ ఏరియా అభివృద్ధికి వియత్నాం సంస్థ

**అమరావతి,**

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలక పరిణామం చోటు- చేసుకుంది. సింగపూర్ స్థానంలో వియత్నాం వచ్చింది. 2018లో అమరావతిలో స్టార్ట్ ఆప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ ముందుకు రాగా.. గత ప్రభుత్వంలో అమరావతి నిర్మాణం నుంచి వైదొలగింది. గతంలో 1679 ఎకరాల స్టార్ట్ ఆప్ ఏరియా అభివృద్ధిపై సింగపూర్ కు సీఆర్డీఏ మధ్య ఒప్పందం కుదిరింది. ఇప్పుడు అమరావతిలో 2 వేల ఎకరాల్లో స్టార్ట్ ఆప్ ఏరియా అభివృద్ధికి వియత్నాం ముందుకు వచ్చింది. ఇప్పటికే ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో వియత్నాం కంపెనీ విన్ గ్రూప్ కంపెనీ సీఈఓ సమావేశం అయ్యారు. అయితే, అమరావతి స్టార్ట్ ఆప్ ఏరియా అభివృద్ధి ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు విన్ గ్రూప్ కంపెనీ సీఈఓ ఉంచారు. గతం కంటే మెరుగ్గా స్టార్ట్ ఆప్ ఏరియా అభివృద్ధిపై ఏపీ సీఎం ఫోకస్ పెట్టారు. విన్ గ్రూప్ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే సీఆర్డీఏతో ఒప్పందం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపనుంది.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగు

## అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల

**హైదరాబాద**

భారీ వర్షాలతో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో జిల్లా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రమత్తం చేశారు. శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.50 అడుగుల మేర ప్రవహిస్తోందని పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముందస్తు.. సహాయక చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు- చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్లలోని ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను ఆదేశించారు. మంత్రి తుమ్మల ఆదేశాలతో అధికార యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. మున్నేరు పరివాహక ప్రాంతంలోని డివిజన్లో పర్యటిస్తూ.. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తున్నారు అధికారులు. ఖమ్మం వద్ద ఉధృతంగా మున్నేరు ప్రవహిస్తుంది. 15 అడుగుల మేర ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. 16 అడుగులకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. ఈ రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు- అధికారులు చెబుతున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను శాటిలైట్ ద్వారా గుర్తించి ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది.

# రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

### మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన

### ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం

### యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన

### దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు

### ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ**

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహాకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు- వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు- కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీస్టీలో మార్పులు తెస్తామని అన్నారు.

' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

## ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

### వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

**న్యూఢిల్లీ**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్య్ర సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్య్ర దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

### కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు


### మరో వందమందికి తీవ్ర గాయాలు

### కొనసాగుతున్న సహాయక చర్యలు

జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది.

# ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!




క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు-చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిధిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిధిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది. ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

## బెట్టింగ్ యాప్‌ల కేసు

### దేశవ్యాప్తంగా 17 చోట్ల ఇడి సోదాలు

**హైదరాబాద్,**

ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ పరిమ్యాచ్ కేసులో హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ఈడీ 17 చోట్ల సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌తో పాటు- ముంబయి, సూరత్, ఢిల్లీ, నోయిడా, జైపూర్, మధురై, కాన్పుర్‌లలోను సోదాలు జరిగాయి. ఈసందర్భంగా పలు బ్యాంకు ఖాతాల్లోని రూ.110 కోట్లు- ఫ్రీజ్ చేసినట్లు- ఈడీ అధికారులు తెలియజేశారు. డిజిటల్ డాక్యుమెంట్లు-, మ్యూల్ ఖాతాల డెబిట్, క్రెడిట్ కార్డులు, డిజిటల్ పరికరాలను సైతం స్వాధీనం చేసుకొన్నామన్నారు. ముంబయి సైబర్ -క్రై-ం పోలీస్‌స్టేషన్‌లో పరిమ్యాచ్ డాట్ కామ్ పై నమోదైన కేసు ఆధారంగా మరో కేసు కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు పెట్టు-బడి పెట్టిన వారి నుంచి ఏడాదిలో రూ.3 వేల కోట్లు- కాజేసినట్లు- ఈడీ పేర్కొంది. మ్యూల్ ఖాతాల్లో నగదు ఉంచి తమిళనాడు మధురైలలో భారీగా నగదు విత్ డ్రా చేసినట్లు- గుర్తించింది. హవాలా రూపంలో డబ్బును యూకేకి పంపి అక్కడ క్రిప్టో కరెన్సీగా మార్చినట్లు- గుర్తించామని ఈడీ అధికారులు పేర్కొన్నారు.

## బాబుతో రాహుల్‌ది హాట్‌లైన్ టచ్ అంటారా?

### నిరూపించే దమ్ము ఉందా చెప్పండి

### జగన్‌కు షర్మిల సవాల్

**విజయవాడ,**

తెరవెనుక పొత్తులకు జగనే బ్రాండ్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. హాట్‌లైన్ అంటూ జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మోదీ, అమిత్‌షాతో జగన్‌దే హాట్ లైన్ టచ్ అంటూ విమర్శలు గుప్పించారు. ఆయనలా బలప్రదర్శన యాత్రలు చేసి... జనాలపై కార్లు ఎక్కించడం రాహుల్‌కు తెలియదని ఎద్దేవా చేశారు. ఈ దేశ పౌరుల కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం రాహుల్‌దని అన్నారు. చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్ టచ్ లేదని మేం నిరూపిస్తాం. జగన్‌కి దమ్ముంటే సవాల్‌ను స్వీకరించాలి. పచ్చ కామెర్లు సోకినోడి లెక్క ఉంది జగన్ తీరు. సొంత పార్టీ నేతలు తప్పుడు పనులు చేసి అరెస్ట్ అయితే పరామర్శకు జగన్ మాదిరిగా రాహుల్ వెళ్లడం లేదు. తెరవెనుక పొత్తులకు బ్రాండ్ జగనే. అందుకే అందరూ అలా ఉంటారని అనుకుంటున్నారు. జగన్‌దీ నీతి మాలిన రాజకీయం. మోదీకి వంగి వంగి దండాలు పెట్టారు. భాజపా తీసుకొచ్చిన అన్ని బిల్లులకు మద్దతిచ్చారు. మాణిక్యం ఠాగూర్ గురించి చాలా చులకనగా మాట్లాడి.. జగన్‌కు సభ్యత, సంస్కారం లేదని నిరూపించుకున్నారు. మాణిక్యం ఠాగూర్ అడిగిన సవాల్ పై మాత్రం చర్చ చేయలేదు. జగన్‌కి దమ్ములేదని అర్థమైంది. జగన్ మోదీకి హాట్‌లైన్‌లో ఉన్నాడు కాబట్టే దత్తపుత్రుడు అన్నాం. ఆయనకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలి. ఓటు- చోరీపై పార్లమెంట్‌లో వివాదం జరుగుతుంటే నోరు మెదపరు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ పోరాటం చేస్తుంటే విమర్శలు చేస్తారా ? మోదీకి మద్దతు ఇస్తున్నట్లు- మాట్లాడతారా ? మీదో పార్టీ...మీరొక నాయకుడని షర్మిల మండిపడ్డారు.

## గతంలో నామినేషన్ వేసే అవకాశం కూడా లేదు

### పులివెందుల, ఒంటిమిట్ల విజేతలకు పవన్ అభినందనలు

**అమరావతి,**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థులు సాధించిన విజయం ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయా మండలాల్లో విజయం సాధించిన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఇదే సందర్భంలో రాష్ట్రప్రజలకు పవన్ పంద్రాగస్ట్ శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదని ధ్వజమెత్తారు. నామినేషన్ వేద్దామనుకొన్నవారిపై దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ, ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చున్నారు. పులివెందులలో పోటీ- ఉండటం వల్లే.. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ తీర్పు వెల్లడించారన్నారు. ఇప్పటి వరకు ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీ-లో లేకుండా చేసుకుంటూ వచ్చారని, ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో పోటీకి ఆస్కారం కలిగిందని వెల్లడించారు. మూడు దశాబ్దాల తరవాత స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు నచ్చినవారికి ఓటు- వేసుకోగలిగామని పులివెందుల ఓటర్లు చెప్పారంటే అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో రాష్ట్రమంతా అర్థం చేసుకుంటు-ందన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఉప ఎన్నికల్లో నియమావళి ప్రకారం నామినేషన్ల పక్రియ సాగిందన్నారు. అభ్యర్థులు ప్రచారాలు చేసుకొన్నారని, ప్రజా తీర్పు స్పష్టంగా వెలువడిందని అన్నారు. ఈ పక్రియ ఇష్టం లేని పార్టీ ప్రతి దశలో కవ్వింపు చర్యలకు దిగిందని విమర్శించారు. ఎన్నికలు సజావుగా సాగటం నచ్చక, అసహనంతో ప్రభుత్వంపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారన్నారు. పోలింగ్ సందర్భంలో హింసకు తావు లేకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు పవన్ అభినందనలు తెలిపారు.

## పులివెందులలో అధికార దుర్వినియోగం

### ఈ ఫలితాలను ఎలా నమ్మమంటారు: రోజా

**అమరావతి**

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీ-సీ ఉప ఎన్నికల్లో టీ-డీపీ విజయం సాధించడంపై వైసీపీ నేత, మాజీ మంత్రి ఆర్కో రోజా ఎక్స్ వేదికగా స్పందించింది. గడిచిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల జెడ్పీటీసీ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 62 శాతం ఓటు- శాతం సాధించింది.. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో జరిగిన ఎన్నికల్లో 62 శాతం ఓట్లు- సాధించిన పార్టీకి, వైఎస్ జగన్ అన్నకు అనుకూల వాతావరణం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో 8.95 శాతం ఓట్లు రావడం ఏమిటో? అని రోజా ప్రశ్నించింది. ఇక, సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అనుకూల గాలి వీచిన సమయంలో.. పులివెందుల జెడ్పీటీ-సీ పరిధిలో టీడీపీ 24 శాతం ఓట్లు సాధించింది అని ఆర్కే రోజా తెలిపింది. అలాంటి పార్టీకి ఎన్నికల హామీలు అమలు చేయకుండా, పులివెందుల మెడికల్ కాలేజీని అమ్మకానికి పెట్టిన.. ప్రతికూల పరిస్థితుల్లో 88 శాతం ఓట్లు- రావడం ఏమిటో? అని అడిగింది. అలాగే, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులకు వరుసగా 0, 1, 2, 3, 4 ఓట్లు- రావడం అనుమానాలకు దారి తీస్తుంది అన్నారు. ఎన్నికల్లో పోటీ- చేసిన అభ్యర్థుల ఏజెంట్లు, వారి కుటుంబ సభ్యులు కూడా వారికి ఓటు వేయలేదా? అని ప్రశ్నించింది. ఇంకా విచిత్రంగా, పోటీ చేసిన అభ్యర్థి తన ఓటును కూడా తాను వేసుకోలేదు.. ఈ ఫలితాన్ని మనం నమ్మాలా? అని మండిపడింది. అధికార దుర్వినియోగం, అవకతవకలతో పులివెందుల తీర్పు ప్రజా తీర్పు ఎలా అవుతుంది? అని మాజీ మంత్రి రోజా అడిగింది.

## తెనాలి ముంపు ప్రాంతాల్లో నాదెండ్ల పర్యటన

### పంట నష్టపోయిన రైతులకు భరోసా

**గుంటూరు,**

తెనాలి నియోజకవర్గంలోని వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. కొల్లిపర మండలం కరకట్ట లంక ప్రాంతాలు, తెనాలి మండలం గోలి డొంక పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టంపై రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముంపునకు గురైన ప్రాంతాలు, పొలాల వివరాలను అధికారుల ద్వారా మంత్రి సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ఆకాల వర్షాలతో రైతులు కొంత ఇబ్బందులు పడుతున్నారు.. 5 నెలల్లో పడాల్సిన వర్షం 2 గంటల్లో పడటం వల్ల కొంత పంట నీట మునిగింది.. ఇప్పటి వరకు 14 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.. ఇంకా పంట నష్టం వివరాలు రావాల్సి ఉంది.. కృష్ణ వరద నీరుకి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.. కొల్లిపర మండలంలో కొన్ని గ్రామాలు పంట నష్టం వాటిల్లింది.. ప్రభుత్వం రైతులను, కౌలు రైతులను కూడా ఆదుకుంటుంది..

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ప్రజా సమస్యలు స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

సీపీఐ ఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను




**అక్షరకలం/తిరుమలాయపాలెం:**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ గజ్జల వెంకటయ్య భవనంలో ఆదివారం మండల వ్యవసాయ కార్మిక శాఖ సభ్యుల కమిటీ కార్యదర్శుల సమావేశంలో సిపిఐఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ఆధ్వర్యంలో అర్హులందరికీ అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను మరియు ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు రైతులకు వడ్ల ధాన్యాలను కొనుగోలు చేసిన బోనస్ ప్రకటించిన వారికి 500 రూపాయలు తక్షణమే మంజూరు చేయాలని ప్రజా సమస్యల స్థానిక సమస్యలు పరిష్కరించాలంటూ లేదంటే సమరశీల సిద్ధం చేస్తామంటూ కేంద్రాలలో ప్రకటించిన 500 బోనస్ తక్షణమే రైతులకు విడుదల చేయాలంటూ వారు తెలిపారు అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా ఏంటో తిరుమలాయపాలెం మండలంలో ఉన్న ప్రతిగ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ జెండా నిలబెట్టాలని సిపిఎం పార్టీ కార్యాలయంలో పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ వివరించారు ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మండల వ్యవసాయ శాఖ అధ్యక్షులు తుళ్లూరి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు బింగి రమేష్ అగ్గిరేకుల నరసయ్య మద్దినేని శ్రీనివాసరావు కొల్లిచలం స్వామి భూక్య రాజేష్ రాథోడ్ కొమ్ము నాగేశ్వరరావు నేరుసుల వెంకటేశ్వర్లు పద్మనాభుల సుధాకర్ రావు కోడి లింగయ్య కొప్పుల శ్రీను పప్పుల ఉపేందర్ ప్రసాద్ బోడపట్ల పప్పుల శ్రీను సతీష్ చామకూరి భరత్ అలివేలమ్మ మంగతాయారు కొత్తపల్లి దామోదర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సిపిఐఎం పార్టీ కార్యకర్తలు నాయకులు వ్యవసాయ కమిటీ సభ్యులు కార్యదర్శులు మండల వ్యవసాయ శాఖ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామ శాఖ నాయకులు మండల కేంద్రంలో కమిటీ సభ్యుల శాఖ కార్యదర్శి సమావేశంలో నిర్వహిస్తూ గ్రామాలలో ఉన్న నిరుపేద ప్రజల సమస్యలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలంటూ సిపిఐఎం మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెలిపారు అదేవిధంగా తదితరులు పాల్గొన్నారు..

# బ్రైడల్ జ్యువెలరీ షో మలబార్ గోల్డ్ ..డైమండ్స్ మన ఖమ్మం లో ఆగస్టు16 నుండి 24 వరకు

## అద్భుత రత్నాభరణాల సేకరణ 'వ్యాన'ను ఆవిష్కరించిన మలబార్ గోల డైమండ్స్ .

**అక్షర కలం / ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షోని మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్, ఖమ్మం షోరూంలో ప్రారంభించారు . ఈ బ్రైడల్ జ్యువెలరీ షో ఆగస్టు 16 నుండి 24 వరకు కొనసాగుతుంది . ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం ( షో ది వే ). ఈ ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు , విభిన్న సంస్కృతులు మరియు సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి . బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మరియు ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ వేడుక చేసుకునే అద్భుతమైన సరికొత్త రత్నాభరణాల సేకరణ అయిన 'వ్యాన'ను కూడా సగర్వంగా ఆవిష్కరించింది . ఏ రెండు రత్నాలు మరియు ఏ ఇద్దరు మహిళలు ఒకేలా ఉండరనే నమ్మకం నుండి ప్రేరణ పొందిన వ్యాన , మహిళల యొక్క వ్యక్తిత్వం , వారి అంతర్గత బలం మరియు స్వీయ వ్యక్తీకరణకు నిలుస్తుంది . వజ్రంతో ప్రేరేపితమైన తేజస్సును , వర్ణరంజితమైన శక్తివంతమైన రత్నాలను , 18 మరియు 22 క్యారట్ల బంగారంతో ఎంతో శ్రద్ధగా 'వ్యాన'ను సుందరంగా రూపొందించారు . ట్రెండీగా , బోల్డ్ మరియు సులభంగా ధరించగలిగే ఫ్లూయిడ్ , తేలికైన సిల్హౌట్లు ఈ సేకరణలో ఉన్నాయి . భారత దేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకొనే అతి పెద్ద వేడుక , ఎన్నో కుటుంబాలు ఎందరో బంధువులు విచ్చేయడం , తమ ఆచార వ్యవహారాలతో ఒకరినొకరు గౌరవించుకోవడం , ఆలింగనాలు పలకరింపులతో కూడిన ఉద్విగ్న క్షణాలు , ఎటు చూసినా జన సందోహంతో అదొక పెద్ద వేడుక . ఈ అసాధారణ పరిస్థితిని సైతం సానుకూల మార్గంలో ముందుకు తీసుకెళ్తూ... నేటి వధువు కోసం మలబార్ గోల్డ్






%ు% డైమండ్స్ ఒక సరికొత్త ధోరణి నెలకొల్పింది . తన వివాహం తనకెప్పటికీ సుమధురమని భావించేలా షో ది వే సందేశంతో ముందుకు వచ్చింది . కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ . అంతే కాకుండా మలబార్ గోల్డ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్' వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి . ఈ "బ్రైడల్ జ్యువెలరీ సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి , రత్నాభరణాల మరియు అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై 25% వరకు తగ్గింపు 2025 సెప్టెంబర్ 07 వరకు మాత్రమే షరతులు వర్తిస్తాయి . మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా , తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది . ఖచ్చితమైన తయారీ ధర , రాళ్ల బరువు , నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి , ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ , పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు వజ్రాభరణాల పై 100% విలువ లభిస్తుంది . బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు , నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం , అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు , బైబ్యాక్ గ్యారెంటీ , నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ , జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది . విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్ , నేడు 400కి పైగా షోరూములు , 14 హోల్సేల్ యూనిట్లు , కార్యాలయాలు , డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం , ఆస్ట్రేలియా , కెనడా , యూకే , యూఎస్ఏ , మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది . ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ 19వ స్థానం కైవసం చేసుకుందని అన్నారు . ఈ కార్యక్రమంలో షోరూం హెడ్ విష్ణు , అసిస్టెంట్ షోరూం హెడ్ నిహాడ్ , షోరూం మేనేజర్ కిషన్ రావు , సేల్స్ మేనేజర్స్ విష్ణు %ు% విజయ్ ఇన్ఫ్లుయెన్సర్స్ గౌతమి , అలేఖ్య కస్టమర్స్ అండ్ వెల్ విశేర్స్ తదితరులు పాల్గొన్నారు .

# సాగర్ ప్రాజెక్ట్ కు పోటెత్తిన వరద...

22 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల..



**నాగార్జునసాగర్, అక్షరకలం/ ప్రతినిధి :**

నాగార్జునసాగర్ కు పోటెత్తిన జనసంద్రం ఆదివారం సెలవు దినం కావడంతో పర్యటకుల బరి సంఖ్యలో తరలివచ్చారు.గత రెండు రోజుల గా వరుస సెలవులు రావడంతో నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాలు సందర్శకులతో పండుగ వాతావరణం చోటు చేసుకుంది. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై ఉన్న అన్ని ప్రాజెక్టులు వరద ప్రవాహంతో నిండిపోవడం వలన నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు భారీగా చేరడంతో ఆదివారం నాడు 22 రేడియల్ క్రస్ట్ గేట్లు 5 ఫీట్లు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ అందాలను వీక్షించేందుకు వచ్చే సందర్శకులతో కిటికీటలాడుతుంది. పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పర్యటకులు ఇబ్బంది పడకుండా సాగర్ జల సవ్వడిని ఆనందంగా వీక్షించారు.

## నాగార్జున సాగర్ నీటి సమాచారం :-

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 586.90 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 303 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,867 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 6006 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కుల నీటినీ , 22 గేట్లు 5 ఫీట్లు మేర ఎత్తి 1,70,588 క్యూసెక్కుల నీటినీ ,నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 1,45,076 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 2,11,820 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు...

# చలకుర్తి చిన్నారుల ఖాతాలో మరొక అంతర్జాతీయ పథకాలు

**అక్షర కలం /ప్రతినిధి :**

ఈరోజు హైదరాబాద్ నందు నిర్వహించిన ఇండో నేపాల్ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్ నందు పాతనబోయిన విహాస్ కటా విభాగంలో మొదటి స్థానం సాధించి బంగారు పతకం మరియు పాతనబోయిన సుదీక్ష రెండో స్థానం సాధించి వెండి పతకం సాధించారు . ఇట్టి టోర్నమెంట్ నందు ఇండియా మరియు నేపాల్ ఇరదేశాలకు చెందిన పలువురు కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు . క్రీడల పట్ల ఆసక్తితో టోర్నమెంట్ ఏదైనా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న ప్రతి టోర్నమెంట్లో బంగారు పతకాలు సాధిస్తూ అక్క తమ్ముళ్లు ఇరువురు తిరుగులేని మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులుగా చిన్నతనంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తూ ఉన్నారు. గతంలో ఊటీ నందు వైజాగ్ నందు హైదరాబాద్ నందు జరిగిన పలు అంతర్జాతీయ టోర్నమెంట్లలో బంగారు పతకాలు సాధించి పలువురి ప్రముఖుల ప్రశంసలు పొందారు.



# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ పల్లకి ఊరేగింపు

## పిండిప్రోలు గ్రామ పురవీధుల్లో శ్రీకృష్ణ పరమాత్మ పల్లకి ఊరేగింపు సేవలో పాల్గొని స్వామి కృపకి పాత్రులైన గ్రామస్థులు





**అక్షరకలం/ తిరుమలాయపాలెం:**

తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పల్లకి ఊరేగింపు ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తిశతాధిక గ్రంథకర్త ఇందు జ్ఞాన ధర్మప్రదాత సంచలనాత్మక రచయిత త్రైతసిద్ధాంత అధికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల వారి దివ్యమైన ఆశీస్సులతో కృష్ణాష్టమికి సంబంధించిన పూజా కార్యక్రమం చేశారు అనంతరం వారు గ్రామం లోని వీధి వీధి కి ఊరేగింపు పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ అధ్యక్షులు సత్యం విజయ, ఉపాధ్యక్షులు ఉమేష్ చందర్ నిర్వాహకులు చెన్న సుజాత,సాయి,దీక్షిత్ కోదాడ మరియు గుండెపుడి అధ్యక్షులు , కమిటీ సభ్యులు, ఖమ్మం కమిటీ సభ్యులు శ్రీనివాస్,ప్రకాశ్,బ్రహ్మాచారి, కా ంపాటి. బాబు, మమత,కవిత,భవాని,కల్పన, విజిత, శారద,వాణి, దివ్య, అలేఖ్య,పల్లవి,హర్షిత, వినురాధ, ఉదయశ్రీ భరత్ కుమార్,సూర్యతేజ,అఖిల్, అశ్విత్,ఆరోన్ మరియు శ్రీకృష్ణ పరమాత్మ భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కబడ్డీ ఛాంపియన్స్ ట్రోఫీ లో చౌటపల్లి కబడ్డీ క్రీడాకారుడు




**అక్షర కలం /ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారుల ను తయారు చేయడానికి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం గారు నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో చౌటపల్లి కబడ్డీ జాతీయస్థాయి క్రీడకారుడు పులికాశి వంశీకృష్ణ "శాతవాహన సైనికస్" జట్టుకు ఎన్నికైనట్లు సిద్దిపేట జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు చౌటపల్లి తాజ మాజీ సర్పంచ్ గద్దల రమేష్ గారు తెలిపినారు, ఇంక ఇటువంటి నైపుణ్యమ్ కలిగిన క్రీడాకారులను తయారు చేయుటకు చౌటపల్లి గ్రామ కబడ్డీ సీనియర్ క్రీడాకారులు ఎల్లవేళలా కృషి చేయుటకు సిద్ధంగా ఉన్నారు అని తెలియజేయుటకు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.



# ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శ్రీకర్-నిఖితలను ఆశీర్వదించారు.ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి శ్రీనివాసరావు -జయలక్ష్మీ దంపతుల కుమార్తె నిఖిత పెళ్లి ఆంధ్రప్రదేశ్ గుంటూరు నగర వాస్తవ్యులు నంబూరి శివ నాగేశ్వరరావు-సునీత దంపతుల జ్యేష్ఠ కుమారుడు శ్రీకర్ తో ఖమ్మం వెంకటగిరి క్రాస్ రోడ్స్ లోని శ్రీహర్ష కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై నూతన వధూవరులు శ్రీకర్-నిఖితలకు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి తన ఆశీస్సులు అందజేశారు.నూతన వధూవరుల తల్లితండ్రులు శ్రీనివాసరావు-జయలక్ష్మీ, శివ నాగేశ్వరరావు-సునీత,సంకా గంగాధర్-లక్ష్మీ, వేములపల్లి వెంకటేశ్వర రావు-సామ్రాజ్యలక్ష్మీ, వేములపల్లి నరేష్ -ప్రమోదిని, వేములపల్లి నగేష్-శిరీష,వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# రైల్వే స్టేషన్ హామీ మరచిన బలరాం నాయక్



**అక్షరకలం/ భద్రాచలం**

భద్రాచలానికి రైల్వే స్టేషన్ మంజూరు చేయాలి మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ భద్రాచలం ఎంపీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం దేగల వంశి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ హాజరై మాట్లాడుతూ గతంలో బలరాం నాయక్ గెలిస్తే భద్రాచనానికి రైల్వేస్టేషన్ తీసుకొస్తానని హామీ ఇచ్చారు మరి దానిమీద ఎటువంటి సన్నాహాలు చేయట్లేదని ఎంపీగా గెలిచిన బలరాం నాయక్ గత రెండు మూడు నెలలుగా భద్రాచలం వైపు కూడా చూడటానికి ఇష్టపడట్లేదు వాగ్దానాలకే పరిమితమయ్యారని ఆయన అన్నారు గత ఎంపీలు కూడా గెలిచిన భద్రాచలానికి రైల్వే స్టేషన్ నియమించి భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తాను అంటున్నారు కానీ అభివృద్ధి చేయట్లేదని ఆయన ఆవేదన చెందారు స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు కలిసి భద్రాచలానికి రైల్వే స్టేషన్ వచ్చేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌలరాజు ఈ సందర్భంగా తెలిపారు కార్యక్రమంలో నాని బర్ల రామకృష్ణ కుశల శ్యాము చీకటి దశమ్ బాబు వెంకటేశ్వర్లు శీను నాని తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యదర్శి...

నాగార్జునసాగర్, అక్షర కలం : ఆగస్టు 17:: నాగార్జున సాగర్ లోని బుద్ధవనాని ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ( తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి) గుగులోతు రవి కుటుంబ సమేతంగా సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, ఎత్తిపోతల జలపాతాన్ని, నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించిన అనంతరం బుద్ధవనాన్ని ఆయన సందర్శించారు. బుద్ధ వనములోని బుద్ధ పాదాల వద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యాన వనం, స్తూప వనాలను సందర్శించి మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో కొద్దిసేపు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ గుగులోతు రవి చే బుద్ధ జ్యోతి వెలిగింపజేసి పంచశీల కండువాలతో సన్మానించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం వివరాలను, నాగార్జునకొండ, బుద్ధవనం చారిత్రక విశేషాలను వివరించారు. వీరితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో మరణించిన పోలీస్ జాగిలంకి ఘనంగా అంతిమ వీడ్కోలు









## జిల్లా పోలీస్ శాఖకు పోలీస్ జాగీలం పింకీ (ట్రాకర్) అందించిన సేవలు మరువలేనివి

**నల్లగొండ అక్షర కలం /ప్రతినిధి :**

నేర పరిశోధనలో సాటి లేని జాగిలం,వాసన పసిగట్టిందంటే వదిలి పెట్టని నైజం అనేక కీలక కేసులలో నేరస్థులను డిటెక్ట్ చేసి పోలీస్ శాఖకు వెన్ను దన్నుగా నిలిచి దాదాపు 12 సంవత్సరాల కాలం పాటు విధి నిర్వహణలో విశేష సేవలు అందించి అనారోగ్య కారణంగా ఈ రోజు మరణించడం చాలా బాధాకరం అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో డాగ్ స్క్వాడ్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ జాగిలం పింకీ అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు తుది శ్వాస విడిచింది.2014 సంవత్సరంలో ఐఐటీ మొయినాబాద్ లో 9 నెలల పాటు డాగ్ హ్యాండ్లర్ నాగరాజు తో పాటు శిక్షణ పొంది శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది.

### పింకీ సాధించిన ఘనతలు:

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విధినిర్వహణలో భాగంగా నల్లగొండ 1 టౌన్ పరిదిలో బొట్టుగూడలో ఒక వ్యక్తిని ముక్కలు ముక్కలుగా చేసి పలు చౌరస్తాలలో తల మొండెం వేరు చేసిన సంచలన హత్య కేసులో కీలకమైన పాత్ర పోషించింది.నల్లగొండ జిల్లా కేంద్రం లో జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హల్ వద్ద జరిగిన 1కోటి 40 లక్షల రూపాయల చోరీ కేసులో గంటల వ్యవధిలో నిందితుల జాడలను తెలిపింది.గుండాల మండలం లోని వంగాల గ్రామం లో ఒక వ్యక్తిని చంపి బావిలో పడవేసిన వారం రోజుల తరువాత విషయం తెలుసుకున్న తరువాత ఈ డాగ్ తో అన్వేషణ చేస్తే నిందితుల ఇండ్ల లోకి వెళ్లి పసిగట్టింది.ఇలా పింకీ విధినిర్వహణలో చేసిన సేవలు మరువలేనివి. విధి నిర్వహణలో అనేక సేవలు అందించిన పింకీ జాగీలం భౌతిక కాయానికి జిల్లా ఎస్పీ గారి సూచనల మేరకు అడిషనల్ ఎస్పి రమేష్ గారు పూలమాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి అధికార లాంఛనాల తో అంత్య క్రియలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, ఆర్.యస్.ఐ రాజీవ్,డాగ్ హ్యాండ్లర్ నాగరాజు డాగ్ స్క్వాడ్ సిబ్బంది కరుణాకర్,సంపత్,సతీష్, గోపాల్, మహేంద్ర,నరేష్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలానికి ముప్పు

**భద్రాచలం/ అక్షర కలం**

పోలవరం ప్రాజెక్ట్ కారణంగా గోదావరి నదీ ప్రవాహం వెనక్కి రావటం వల్ల భద్రాచల పట్టణమే కాక పరిసర గ్రామాలకు ముప్పు మరింత పెరిగిందని సిపిఎం రాజ్యసభ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్ తెలిపారు. గోదావరి వరదలు ప్రతి ఏటా భద్రాచల పట్టణాన్ని ముంచెత్తుతున్నాయని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో రాగానే ఈ వరదల తీవ్రత పెరగనుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం కాపర్ డ్యాం వల్ల ప్రజలు ఇప్పటికే గృహ నష్టాలు, జీవనోపాధి తో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. పోలవరం వల్ల ఉత్పన్నమయ్యే బ్యాక్ వాటర్ ముంపు పట్టణ అభివృద్ధికి అడ్డంకి మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమస్యను కేంద్రం అత్యవసరంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో భద్రాచలానికి తిరుగులేని నష్టం సంభవిస్తుందని ఆయన అన్నారు. చారిత్రిక నేపథ్యం గల భద్రాచలం శ్రీరాముని దేవాలయం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత విడాలని అన్నారు.

## పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్రానిదే

పోలవరం జాతీయ ప్రాజెక్ట్‌గా కేంద్రం స్వయంగా గుర్తించినందున దాని ప్రభావం వల్ల కలిగే ప్రతి సమస్యకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బ్రిటాస్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ముంపు ప్రాంతాలు పెరుగుతున్నాయి. కాని పునరావాసం ఇంకా పూర్తికాలేదు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు నిరసనలు తెలుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధ్యత నుంచి తప్పించుకోవడం కేంద్రానికి సాధ్యం కాదు అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని గుర్తుచేశారు. ప్రాజెక్ట్ వ్యయ భారం పునరావాసం పరిహారం చెల్లింపులు రక్షణ గోడల నిర్మాణం అన్నీ కేంద్రం తీసుకోవాల్సిన చర్యలని బ్రిటాస్ స్పష్టం చేశారు.

## పరిపాలనా సౌలభ్యం కోసం ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలానికి ఇవ్వాలి

భద్రాచలానికి అత్యంత సమీపంలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలు ఇప్పటికీ వేరే మండలాల్లో ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బ్రిటాస్ అన్నారు. రోజువారీ పనులు విద్య, వైద్యం, రవాణా వంటి అంశాల కోసం ఈ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే ఆధారపడుతున్నప్పటికీ పరిపాలనా పరంగా వెనుకబడి పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గ్రామాల విలీనం ద్వారా అభివృద్ధితో పాటు, ప్రభుత్వ పథకాలు చేరుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే 5 సెకండ్లలో ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలపవచ్చని అన్నారు.అలాగే పట్టణ విస్తరణ సహజంగా జరుగుతూ భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల డిమాండ్లను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన గట్టిగా కోరారు.

## స్వాతంత్ర వేడుకల్లో ఆర్ఎస్ఎస్ ను పొగడడం ప్రధాని బాధ్యత రాహిత్యం

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భారతదేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన సందర్భమని అలాంటి వేదికపై ప్రధానమంత్రి ఒక్క సంస్థను మాత్రమే పొగడటం దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుందని బ్రిటాస్ విమర్శించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు రైతు కూలీలు విద్యార్థులు మహిళలు అందరూ ప్రాణత్యాగాలు చేశారు. అనేక విప్లవకారులు ఉరిశిక్షలు ఎదుర్కొన్నారు. అలాంటి సందర్భంలో కేవలం ఆర్ఎస్ఎస్‌ను మాత్రమే ప్రస్తావించడం చరిత్రను వక్రీకరించడం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని స్వాతంత్ర దినోత్సవ వేదికపై ఇచ్చే ప్రతి మాట దేశానికి మార్గదర్శకం కావాలని కానీ అందుకు భిన్నంగా స్వాతంత్రోద్యమంతో ఏమాత్రం సంబంధంలేని, బ్రిటిష్ వారికి లొంగిపోయి క్షమాపణలు కోరిన %=ూా% ను గొప్ప సంస్థగా పొగడడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని బ్రిటాస్ స్పష్టం చేశారు.

## మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు

భారత అమెరికా వాణిజ్య సంబంధాలపై మాట్లాడిన బ్రిటాస్ ప్రధాని మోడీపై ఎద్దేవా చేశారు. మోడీ ట్రంప్‌తో స్నేహం పెంచుకున్నానని చెబితే ఆ స్నేహం దేశ ప్రయోజనాలకు ఉపయోగపడకపోతే దాని అర్థం ఏమిటి ఇప్పటికీ అమెరికా భారత ఉత్పత్తులపై అధిక సుంకాలు వేస్తోంది. రైతులు, పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు దీని వల్ల ఇబ్బందులు పడుతున్నాయి. నిజమైన స్నేహం ఉంటే ఈ సుంకాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. కానీ మోడీ ట్రంప్ సంబంధం మాటలకే పరిమితమైందని అది ప్రజలకు లాభం చేకూరలేదని స్పష్టమవుతోంది అని బ్రిటాస్ వ్యాఖ్యానించారు.పోలవరం బ్యాక్ వాటర్ నుంచి భద్రాచలం రక్షణ, పునరావాస సమస్య, గ్రామాల విలీనం, స్వాతంత్ర దినోత్సవం బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు ఇలా పలు అంశాలపై జాన్ బ్రిటాస్ సమగ్రంగా స్పందించారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాస్వామ్యంపై నమ్మకం దెబ్బతింటుంది. అందువల్ల కేంద్రం బాధ్యతగా ముందుకు రావాలి అని ఆయన స్పష్టం చేశారు. ఈ పత్రిక సమావేశంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య ఎం.బి నర్సారెడ్డి పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీ కృష్ణ బండారు శరత్ బాబు పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజ శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో వివిధ కోర్సులకు ప్రవేశాల గడువు ఆగస్టు 28 వరకు పెంపు.



**సూర్యాపేట, అక్షర కలం/ ప్రతినిధి:**

యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా టాటా టెక్నాలజీ సహకారంతో యువతకి ఆదునాతన ఇండస్ట్రీ 4.0 కోర్సులను ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్నగర్ లోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో 2025- 27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల గడువును ఈ నెల 28 వరకు పెంచడం జరిగిందని ,ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కలెక్టర్ కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి....





**నల్లగొండ,అక్షర కలం/ ప్రతినిధి :**

నల్గొండ పట్టణంలోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో కనగల్ మండలం , బచ్చన్నగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గుండెబోయిన రామలచ్చయ్య యాదవ్ గారి కుమారుడు వెంకటేష్ యాదవ్- కీర్తన గార్ల వివాహా కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించినా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు.

## ముదిరాజ్ కుటుంబాల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి జాతర

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతరను ఆదివారం ముదిరాజ్ కులస్తులు సుమారుగా 200 మందితో డిజె సౌండ్ , మేళతలలతో , చిన్నా , పెద్ద , అనే తారతమ్యం లేకుండా నృత్యాలు చేసుకుంటూ ప్రకాష్ నగర్ బ్రిడ్జి ప్రాంతంలో ఉన్న గంగమ్మ తల్లి కి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు . గత 4 సం నుండి పోరాడుతున్న ప్రకాష్ ముదిరాజ్ మహిళా మత్స పారిశ్రామిక సంఘం లి? ప్రకాష్ నగర్ 28 %డ% 29 డివిజన్లు, ఖమ్మం, (రి.నెం %చీ%-283) సభ్యత్వాలు రావడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేసుకుంటూ 88 మంది మహిళా సభ్యులు నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు . ఈ సభ్యత్వం ద్వారా ప్రభుత్వ రుణాలకు , సంఘ సభ్యుల ఉపాధి కొరకు , జీవన విధానం లో మార్పు రావాలి అని , ప్రకాష్ నగర్ లో ఉన్న ముదిరాజ్ బంధువులను 28.29 డివిజన్ల అందరూ కల కలుపుకొని ఘనంగా బోనాల పండగ ను ఏర్పాటు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి? ప్రకాష్ నగర్ 28 %డ% 29 డివిజన్లు అధ్యక్షురాలు పోతుల హైమావతి , ఉపాధ్యక్షురాలు శీలం విజయలక్ష్మి , సెక్రటరీ గుండెబోయిన హైమావతి , అద్యక్షుడు చెన్నబోయిన వెంకటేశ్వర్లు , ఉప అధ్యక్షుడు పోతుల నరసింహారావు , సెక్రటరి ఆముదాల లక్ష్మణ్ , కమిటీ నెంబర్స్ దుస్స శ్రీను , బండి కనకయ్య , గుండెబోయిన నరేష్ , నక్క లింగయ్య , గణవరపు వెంకన్న , రావుల శ్రీను , నార్ల నాగేశ్వరరావు మరియు ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు .



# ఏడవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 472 మందికి వైద్య పరీక్షలు, 87 మంది కంటి పరీక్షలకు ఎంపిక













**గట్టుప్పల్, అక్షర కలం/ ప్రతినిధి :**

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది... మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన ఆరు ఉచిత కంటి వైద్య శిబిరాలలో 4355 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1051 మందికి కంటి ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు ఈరోజు గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఏడవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ ఏడో విడత ఉచిత వైద్య శిబిరంలో 472 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.. వీరిలో 87 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు.. ఆపరేషన్లకు ఎంపికైన వారిని వెంటనే హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు... కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు..

# పట్టు వస్త్రాలు కానుకగా,..ఆశీస్సులు ఆప్యాయతగా మంత్రి పొంగలేటి



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : జిల్లాలో ఆదివారం పండుగ వాతావరణం తలపించింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వరుస శుభకార్యాల్లో పాల్గొని ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు.కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఆదిత్య ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం, గంగమ్మతల్లి ఆలయంలో బోనాల జాతరలో పాల్గొని భక్తులతో కలిసిపోయారు. అనంతరం మల్లేపల్లిలోని బీఆర్కే ఫంక్షన్ హాల్లో పురం ఉపేందర్ కుమారుని వివాహం, నేలకొండపల్లి ఏఎంసీ మార్కెట్ యార్డులో చిలకల రాములు కుమారుని వివాహం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో వరుసగా జరిగిన పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు, రిసెప్షన్లకు హాజరై ఆశీర్వచనాలు అందించారు.వెంకటగిరిక్రాస్ రోడ్‌లోని శ్రీహర్ష కన్వెన్షన్, నాయుడుపేట పీవీఆర్ గార్డెన్స్, రెడ్డిపల్లి ఏఆర్ గార్డెన్స్, సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లలో జరిగిన వివాహ వేడుకల్లో పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.ఖమ్మం నగరంలోని రామన్నపేట, ఉషాహరి కన్వెన్షన్, సిటీ సెంట్రల్ కన్వెన్షన్, ఎస్ఆర్ కన్వెన్షన్, పుట్టకోటతో పాటు అనేక ప్రాంతాల్లో జరిగిన శుభకార్యాల్లోనూ పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలో శెట్టిపల్లి వెంకటేశ్వర్లు మనమరాళ్ల ఓణీల అలంకరణ వేడుకలోనూ మమేకమయ్యారు.ప్రతీ చోటా పట్టు వస్త్రాలను కానుకగా అందజేస్తూ... ఆత్మీయత నిండిన ఆశీస్సులను మంత్రి పొంగులేటి వారికి అందించారు. ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, మువ్వ విజయ్ బాబు, "చల్లా కృష్ణ" పార్టీ నాయకులు కార్యకర్తలు శుభకార్యంలో పాల్గొన్నారు

# పెసర రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## పంట నష్టపరిహారం అందించాలి

## పంటల భీమా పథకాన్ని అమలు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రవతి

**అక్షర కలం/ కొనిజర్ల:**





కొనిజర్ల మండలంలో ఆదివారం వైరా మాజీ శాసనసభ్యురాలు బానోత్ చంద్రావతి పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పెసర పంట పొలాలను భాణోత్ చంద్రావతి పరిశీలించారు.పంట చేతికి వచ్చే సమయంలో కురిసిన వర్షాలకు పెసర రైతులకు భారీగా నష్టం జరిగింది .ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకునేందుకు నష్టపరిహారం అందించాలని ఆమె అన్నారు .అదేవిధంగా రైతులకు పంటల భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా అమలు చేస్తే పంటలు నష్టపోయినప్పుడు రైతులకు న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు. ఎంతోమంది రైతులు పెసర సాగు చేశారని చేతికి పంట వచ్చే సమయంలో కురిసిన వర్షాలకు పెసరకాయ కుళ్ళిపోయి బూజు పట్టడం జరిగిందని దీనితో పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు పెసర పంటను చూసి కన్నీటి పరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే గ్రామాలలో కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955